# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 24-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:337 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## తమిళనాడులో ఎన్నికల సంక్రాంతి

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు సర్కారు వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎన్నికల ముంగిట వస్తున్న పండుగ కావడంతో ఈసారి పొంగల్ కానుక భిన్నంగా ఉండనుంది. పొంగల్ సందర్భంగా తమిళనాడులోని రేషన్ కార్డుదారులకు నగదు, నిత్యావసరాలతో పాటు ఓ ధోతి, చీర కూడా ఇవ్వనున్నట్లు పేర్కొంది.

### ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు

# విషం కక్కుతున్నారు

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

- అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు
- ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామన్న ఉపముఖ్యమంత్రి
- కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నాడని వ్యాఖ్య
- ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదు
- ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోంది




రెండేళ్లుగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు.

హైదరాబాద్,డిసెంబర్23.(నిజం చెప్పుతాం) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు.తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని భట్టివిక్రమార్క తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు తోలు తీస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారని, తాము వారిలా మాట్లాడలేమని పేర్కొన్నారు. అలా మాట్లాడే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని భట్టివిక్రమార్క అన్నారు.



### ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌లకు

# నోటీసులు

- సిట్ నిర్ణయాన్ని స్వాగతించిన కేంద్రమంత్రి బండి సంజయ్
- ఎస్ఐబిని అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేశారని ఆరోపణ
- టీవీ సీరియల్స్ పూర్తయ్యాయి, కానీ కేసు తేలలేదన్న విమర్శ
- విచారణ అధికారులకు స్వేచ్ఛనివ్వాలని డిమాండ్
- కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,డిసెంబర్23.(నిజం చెప్పుతాం) తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు నోటీసులు జారీ చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ణయించింది. ఈ నిర్ణయంపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ, దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.



### విదేశీ విద్యలో

# ఏపీ టాప్

- అమెరికాను దాటేసిన కెనడా: నీతి ఆయోగ్ నివేదిక
- విదేశాలకు విద్యార్థులను పంపడంలో ఆంధ్రప్రదేశ్ టాప్
- అమెరికాను వెనక్కి నెట్టి భారత విద్యార్థులకు కెనడా మొదటి ఎంపిక

ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్తున్న భారత విద్యార్థుల విషయంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. అదే సమయంలో, భారత విద్యార్థులు ఎక్కువగా ఇష్టపడే దేశంగా అమెరికాను అధిగమించి కెనడా మొదటి స్థానానికి చేరింది. ఈ కీలక విషయాలను నీతి ఆయోగ్ "భారత్‌లో ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ" పేరుతో విడుదల చేసిన నివేదిక వెల్లడించింది.




### భారత నిపుణులకు

# గట్టి దెబ్బ

- హెచ్-1బీ వీసా ఇంటర్వ్యూల రద్దుతో పెరుగుతున్న అనిశ్చితి
- హెచ్-1బీ, హెచ్-4 వీసాలకు సోషల్ మీడియా వెట్టింగ్‌ను విస్తరించిన అమెరికా

హెచ్-1బీ, హెచ్-4 వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారిపై అమెరికా ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రామాణిక వీసా స్క్రీనింగ్‌లో భాగంగా ఆన్‌లైన్ ప్రెజెన్స్ (సోషల్ మీడియా) పరిశీలన (వెట్టింగ్)ను అన్ని హెచ్-1బీ, హెచ్-4 వీసాల దరఖాస్తుదారులకు విస్తరించినట్లు అమెరికా ప్రకటించింది.




### చీకటి జీవోల మాటున ఏం చేస్తున్నారో

# బహిర్గతం చేయాలి

## మాజీ మంత్రి హరీశ్ రావు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవోలను దాచిపెడుతోందని హరీశ్ రావు ఆరోపణ
- 13 నెలల కాలంలో 82 శాతం జీవోలను రహస్యంగా ఉంచారని విమర్శ
- జీవోల గోప్యతపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని వ్యాఖ్య

హైదరాబాద్,డిసెంబర్23.(నిజం చెప్పుతాం) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో) ప్రజలకు అందుబాటులో ఉంచకుండా దాచిపెడుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాల్లోగా బహిర్గతం చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు... ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్‌కు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు.

### ఢిల్లీలో బంగ్లాదేశ్

# హైకమిషన్ ఎదుట ఉద్రిక్తత

- దీపు చంద్ర దాస్ హత్యపై ఢిల్లీలో భారీ నిరసనలు
- ఢిల్లీలోని బంగ్లా హైకమిషన్ ఎదుట కట్టుదిట్టమైన భద్రత
- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులపై ఆగ్రహం
- భారత్‌లో దౌత్య కార్యాలయాల భద్రతపై బంగ్లాదేశ్ ఆందోళన



న్యూఢిల్లీ,డిసెంబర్23,(నిజం చెప్పుతాం) బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. గత వారం మైమెన్సింగ్ జిల్లాలో ఇస్లామిస్ట్ గుంపు దాడిలో దీపు దారుణంగా హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాల ధ్వంసం తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు.నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైకమిషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు వరుసల బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు, పారా మిలిటరీ దళాలను మోహరించారు. అయినప్పటికీ కొంతమంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీపు దాస్‌కు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.ఈ నెల 19న బంగ్లాదేశ్ మైమెన్సింగ్‌లోని బలూకాలో 25 ఏళ్ల గార్మెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు దీపు చంద్ర దాస్‌పై దైవదూషణ ఆరోపణలతో గుంపు దాడి చేసి, అతని మృతదేహాన్ని తగలబెట్టడం కలకలం రేపింది.




### ఐటీ చేతికి సోషల్ మీడియా

# ఖాతాల యాక్సెస్

- ఐటీ విభాగంపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించిన కేంద్రం
- దాడులు,సోదాల సమయంలోనే డిజిటల్ ఫ్లాట్ ఫామ్‌లను యాక్సెస్ చేసే అధికారం ఉందని వెల్లడి
- డిజిటల్ రికార్డుల స్వాధీనాన్ని మాత్రమే కొత్తగా చేర్చినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్23,(నిజం చెప్పుతాం) వచ్చే ఏడాది ఏప్రిల్ 1, 2026 నుంచి ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ ప్రజల సోషల్ మీడియా ఖాతాలు, ఈమెయిల్స్, ఇతర డిజిటల్ వేదికలపై నిఘా పెట్టనుందంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ వార్త పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం తేల్చి చెప్పింది.

## రికార్డులు సృష్టించిన బంగారం, వెండి ధరలు

- ఎంసీఎక్స్‌లో బంగారం రూ.1.38 లక్షలు, వెండి రూ.2.16 లక్షల రికార్డు ధరలు
- అమెరికా-వెనిజువెలా ఉద్రిక్తతలతో సేఫ్ హేవన్ డిమాండ్ పెరుగుదల
- డాలర్ బలహీనతతో బంగారం ధరలకు మద్దతు




న్యూఢిల్లీ,డిసెంబర్23,(నిజం చెప్పుతాం) అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరలను కొత్త రికార్డు స్థాయిలకు తీసుకెళ్లాయి. ముఖ్యంగా అమెరికా-వెనిజువెలా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సేఫ్ హేవన్ డిమాండ్‌ను పెంచడంతో మంగళవారం బంగారం, వెండి ధరలు ఒక్కరోజులోనే 1 శాతం కంటే ఎక్కువ పెరగడం గమనార్హం.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 1.2 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,38,381 వద్ద ఆల్‌టైమ్ హైను తాకాయి. ఇవాళ ఉదయం 10.48 గంటల సమయానికి ఇవి 1.01 శాతం లాభంతో ట్రేడ్ అవుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మరింత వేగంగా దూసుకెళ్లాయి. ఎంసీఎక్స్‌లో సిల్వర్ 1.7 శాతం పెరిగి కిలోకు రూ.2,16,596 వద్ద కొత్త రికార్డు నెలకొల్పింది. ఇదే సమయానికి వెండి ధరలు 1.30 శాతం లాభంతో కొనసాగాయి.

### ఐటీ విప్లవం తర్వాత

# క్వాంటం విప్లవం

**అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం**

అమరావతి,డిసెంబర్23.(నిజం చెప్పుతాం) "క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ





**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్, 23,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) పట్టణం,రాజాల్ పేటలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు, స్టోర్ గది, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు, తాజా కూరగాయలు, నిత్యవసర వస్తువులు నాణ్యత పక్కాగా పాటించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు శీతకాల నేపథ్యంలో పిల్లలకు డైట్ మెనూ ప్రకారం వేడివేడి ఆహారాన్ని అందించాలని, రాత్రివేళలో పిల్లలకు చలి తీవ్రతను తట్టుకునే విధంగా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలని, వేడి నీరు అందించాలని సూచించారు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడానికి పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా మానసిక, ఆరోగ్య సంరక్షణ ఉంటుందని, తద్వారా పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించడం జరుగుతుందని అన్నారు నూతన టెక్నాలజీ వినియోగించి పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు, స్టడీ అవర్లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి విద్య సామర్థ్యాలను పరిచీలించారు ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో గల సంక్షేమ వసతి గృహాలను, పాఠశాలలను నిత్యం సందర్శించాలని సూచించారు.విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు ఈ పర్యటనలో ఆయన వెంట స్థానిక ప్రిన్సిపల్, సిబ్బంది ఉన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



నర్సంపేట, 22డిసెంబర్ 2025 : సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఉన్న ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారని నర్సంపేట సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ సంగని కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ.100 ఫీజు చెల్లించి జనవరి 21వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలి. ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా రాత పరీక్ష ఉంటుందని వివరాలకు%షిష్.స్త్రషెవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపాల్ సంగని కుమారస్వామి కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష

**- జి.హరి శేఖర్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్**




రామగుండం డిసెంబర్ 23,( నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ సబ్–ఇన్స్పెక్టర్ జి. హరిశేఖర్ ఆధ్వర్యంలో..డ్రంక్ %డ% డ్రైవ్ లో దొరికిన 4 వ్యక్తులను,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా..3 గురికి రూ.6,000 జరిమానా విధించారు.ఒక వ్యక్తి కి రెండవసారి పట్టుబడగా..03 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

# ఉపాధి కూలీల పొట్ట కొట్టే విబిజి రామ్‌జీ బిల్లును రద్దు చేయాలి....!

**-సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న**




మహబూబాబాద్, 23,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి నూతనంగా తీసుకొచ్చిన విబి జి రామ్ జీ బిల్లును రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ సి ఐ టీ యు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయం మార్కెట్ సెంటర్ లో పత్రాలను తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారుదీని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగా ఉపాధి హామీ చట్టాన్ని రాముని పేరుతో బిల్లు తీసుకొచ్చిందని దేవుని పేరుతో కోట్లాది మంది ప్రజల ఉపాధిని కాల రాసిందన్నారు కూలీలకు చెల్లించే నిధులుకు చెల్లించే నిధులును ఎవరు చెల్లించాలనే స్పష్టత లేదన్నారు జాబ్ కార్డులు రెగ్యులేషన్ పేరుతో ఇప్పటికే కోట్లాదిమంది ఉపాధి కూలీల తొలగింపు ప్రక్రియను ప్రారంభించిందన్నారు వి బిజి రామ్ జీ అనే సాధారణ పథకాన్ని తీసుకురావడాని ప్రజాసంయవాదులు వ్యతిరేకించాలని కోరారు గత 20 సంవత్సరాలు నుండి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా గిరిజనులు బలహీన వర్గాలు మైనార్టీలు పేద ప్రజలకు లబ్ధి చేకూర్చిందని అన్నారు జీవన ప్రమాణాలు విధంగా ఉపయోగపడిన ఉపాధి హామీ చట్టం కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి దుర్మార్గమైన విమర్శించారు ఏడాదికి వంద రోజులు పని దినాలు కల్పించాలని నూతన పథకంలో 120 రోజులుకు పొడిగించామని మభ్యపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆర్థిక లోటుతో రాష్ట్రాలు ఉపాధి హామీ పథకానికి నిధులు చెల్లించకుంటే ఉపాధి పనులు ప్రమాదంలో పడే ప్రమాదం ఉందని పెద్దలపై ఉన్న ప్రేమను పేద ప్రజలపై లేదని అన్నారు ఇప్పటికైనా తక్షణమే రద్దు చేసుకోవాలని లేని పెద్ద ఎత్తున కిందిస్థాయి నుంచి ప్రజలను కార్మికులను కూలీలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన చరించార ఈ కార్యక్రమంలో సారయ్య వెంకటనారాయణ యాకన్న బత్తుల వెంకన్న రవి హేమ సేవ్య యాదగిరి రాజు మహేందర్ మోహన్ జనార్ధన్ వెంకటయ్య లక్ష్మణ్ శ్రీను నవీను బాలు రాజు ఎలేందర్ జయరాజ్ మహేందర్ లచ్చు తదితరులు పాల్గొన్నారు...శ

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన కార్మిక వర్గం

**- యాజమాన్య వైఖరి పై,మండిపడ్డమడ్డి ఎల్లా గౌడ్**



రామగుండం డిసెంబర్ 23,( నిజం న్యూస్)సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తూతూ మంత్రంగా.. జరిపెందుకు నిధులను కుదించడం పై యాజమాన్య వైఖరి పై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మండిపడ్డారు. మంగళవారం ఆర్జీ వన్ ఏరియా లోని గనులు డిపార్ట్మెంట్,ఓసిపి లలో గుర్తింపు సంఘం ఏఐటియుసి పిలుపు మేరకు బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు కార్మికుల కు నల్ల బ్యాడ్జీలు పెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకల పై సింగరేణి యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. ఆయన గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ,తెలంగాణ లో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ ఐన కన్నతల్లి లాంటి సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రోజున వేడుకలు చేయలేని దుస్థితిలో యాజమాన్యం ఉండడం బాధాకరమని కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.సింగరేణిలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆవిర్భావ దినోత్సవం చేయకపోవడం135 ఏళ్ళ చరిత్రలో మొదటిసారని ఆయన అన్నారు హెచ్చరిక జారీ చేశారని ఆయన అన్నారు.కాగా ఈ నిరసన కార్యక్రమం లో..భాగంగా ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం జిడికె 11వ ఇంక్లైన్ లో,జిడికె 2వ ఇంక్లైన్ లో సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఓసిపి 5 లో బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్,సిద్ధమల్ల రాజు లు మాట్లాడగా,ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు సిర్ర మల్లికార్జున్,మిట్ట శంకర్,బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్,బలుసు రవి,దొంత సాయన్న,బుడిమె సమ్మయ్య,రెడ్డి వెంకట స్వామి,ఇజ్జగిరి రాజు, దాసరి శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, దాసరి అనిల్,వేముల అశోక్,గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్,పొన్నం రంజిత్,చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని నుండి..అరుణాచలం- రామేశ్వరానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం..

**- బస్సును ప్రారంభించిన, డిప్యూటీ ఆర్ ఎం భూపతి రెడ్డి**




రామగుండం డిసెంబర్ 23,(నిజం న్యూస్ విసి %డ% ఎండి,ఆదేశానుసారం..భక్తుల కోరిక మేరకు,పలు జిల్లాల్లో నుండి,పుణ్యక్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేయడం అయినది. అందులో భాగంగా.. పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని నుండి భక్తుల కోరిక మేరకు, తీర్థ యాత్రలో భాగంగా.. మంగళవారం మధ్యాహ్నం1.30 గోదావరిఖని నుండి, ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును పచ్చ జెండా ఊపి..ప్రారంభించిన డిప్యూటీ ఆర్ ఎం భూపతి రెడ్డి,నాగభూషణం,డిపో మేనేజర్ ప్రారంభించినారు. మంగళవారం రోజున, పూర్తి సీటింగ్ కెపాసిటీ 37 మందితో..మరియు ఒక కోఆర్డినేటర్ తో.. గోదావరిఖని బస్ స్టేషన్ నుండి,బయలుదేరిన ఈ బస్సు,తిరిగి తేదీ: 29.12.2025 రోజున గోదావరిఖనికి చేరుకుంటుంది.ఇందులో భాగంగా,ఈబస్సుకు బుక్ చేసుకున్న ప్రయాణికులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ..ఈ బస్సును ఏర్పాటు చేసినందుకు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ..ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఇట్టి కార్యక్రమంలో..డిప్యూటీ ఆర్ ఎం భూపతి రెడ్డి, నాగభూషణం డిపో మేనేజర్,కె.గీతాకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్,ఈ యొక్క సర్వీస్ కోఆర్డినేటర్ కే.ఆర్ రెడ్డి, ప్రయాణికులు పాల్గొన్నారు. ఇకముందు కూడా భక్తుల కోరిక మేరకు తీర్థయాత్రలకు బస్సులు ఏర్పాటు చేయడం అయినది అని డిపో మేనేజర్ అన్నారు.

# సింగరేణి బలం కార్మికులే..





**- కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే.. ప్రాధాన అంశాలు**

రామగుండం డిసెంబర్ 23,( నిజం న్యూస్)మార్పులను అందిపుచ్చుకొని ముందుకుసాగితే సింగరేణికి సుస్థిర భవిష్యత్ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్సింగరేణి భవన్, డిసెంబరు 23,2025సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని,తరతరాల శ్రమ,క్రమశిక్షణ, పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్ అన్నారు.137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని పేర్కొన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. హైదరాబాద్ సింగరేణి భవన్ లో..జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మరింత మెరుగుపరచడం,పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడమే లక్ష్యమన్నారు. ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ ఏడాది ఎన్నో వాతావరణ ప్రతికూలతలు, సాంకేతిక సవాళ్లు, మార్కెట్ మార్పులు ఉన్నప్పటికీ భద్రత ప్రమాణాలను పాటిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగినట్లు గుర్తుచేశారు.ఈ ప్రయత్నంలో ప్రతీ గని కార్మికుడు,సూపర్ వైజర్,అధికారి చూపిన బాధ్యతలను ఆయన ప్రశంసించారు.రానున్న సింగరేణి భవిష్యత్పై అందరం ప్రశ్నించుకోవాలని, వాటికి సమాధానాలు వెతుక్కోవాల్సిన బాధ్యత మనదే అన్నారు.ఈ దిశలోనే ఉత్పత్తి సామర్థ్యం, సంస్థ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాల కోసం మన అనుభవం, సామర్థ్యంతో..రాణించే ఇతర రంగాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారుసింగరేణి లో మహిళా శక్తి పెరుగుతున్న తీరు, గనుల్లో,ఆపరేషన్లలో, రక్షణ బృందాల్లో మహిళల భాగస్వామ్యం సింగరేణి పరిణతికి గొప్ప సూచికగా అభివర్ణించారు. రెస్క్యూ జట్లు,గనుల నిర్వహణకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపులతో స్ఫూర్తి పొందుతూ,మన పనితీరును మరింతగా మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.సరైన వేగంతో,సరైన దిశలో, పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే, సింగరేణి తన సుస్థిరతను కాపాడుకుంటూ.. మారుతున్న కాలానికి తగినట్టుగా మారగలదన్న నమ్మకం ఉందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో.. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న,అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగెన్,జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులు.





వేలేర్ డిసెంబర్ 23(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష జడ్.పి.హెచ్.ఎస్ వేలేరు లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో కన్నారం, మల్లికుదుర్ల, పీచర విద్యార్థులు కే.అభిలాష్, ఎల్.స్టీఫెన్, పి.రక్షిత్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు మరియు కె. శరణ్య కేజీబీవీ వేలేరు,డి.అక్షయ్, ఎం.దేవ్ సింగ్ నాయక్, కె.విశాల్ టిజిఆర్ఎస్ వేలేరు నుండి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్రమౌళి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్తయ్య, టీఎంఎఫ్ మండల శాఖ బాధ్యులు కె.శ్రీధర్,బి.దయాకర్, ఎ.కవిత మరియు మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపేట సర్పంచ్ ని సన్మానించిన ఇస్మాయిల్...



బయ్యారం:డిసెంబర్.23.(నిజం చెపుతాం)బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా భూక్యా ప్రవీణ్ నాయక్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గంధంపల్లి బిస్మిల్లా ఫెర్టిలైజర్స్ అధినేత ఎస్ కే.ఇస్మాయిల్ కొత్తపేట నూతన సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా ప్రవీణ్ నాయక్ ని మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుగ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఇస్మాయిల్ ఆకాంక్షించారు.ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పని చేసి సర్పంచ్ లకు ఆదర్శంగా నిలవాలని ఇస్మాయిల్ ఆకాంక్షించారు.

# క్రైస్తవ కుటుంబాలకు ముందస్తు క్రిస్మస్ విందు...






**- అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుంది**

**- రామగుండం శాసనసభ్యులు**

రామగుండం డిసెంబర్ 23,( నిజం న్యూస్) గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ ఆర్కే గార్డెన్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ విందు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా..రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని,పట్టణంలోని క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఇచ్చిన మాట ప్రకారం రామగుండంలో అన్ని హంగులతో క్రిస్టియన్ భవన్ నిర్మాణపు పనులను త్వరలో..ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అలాగే రామగుండం నియోజకవర్గంలో ఉన్న సుమారు..28 గుర్తింపు ఉన్న ప్రార్ధనా మందిరాలకు(చర్చి లకు) సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ కానుకగా ఒక్కో ప్రార్ధనా మందిరానికి 30 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి,సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.మైనారిటీ సమాజాభివృద్ధికి ఎల్లప్పుడు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.అంతే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. రెండేళ్లలో ఊహించని రీతిలో నియోజకవర్గ అభివృద్ధి,అందరి సహకారంతో అభివృద్ధి చేశామన్నారు.ఇదే క్రమంలో భవిష్యత్తులో తనకు మద్దతుగా నిలిచి,మన ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో..ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకి జాతీయ రైతుల దినోత్సవం శుభాకాంక్షలు.

**-పుట్టకుంట సత్తిబాబు.**



బయ్యారం:డిసెంబర్.23.(నిజం చెపుతాం)రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని బయ్యారం మండల కేంద్రానికి చెందిన రైతు పుట్టకుంట సత్తిబాబు అన్నారు.దేశం ఆకలి తీర్చేందుకు తమ జీవితాలను అంకితం చేసిన అన్నదాతలందరికీ సత్తిబాబు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 ను జాతీయ రైతుల దినోత్సవం (కిసాన్ దివస్) జరుపుకుంటారని,రైతుల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించబడుతుందన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముకలాంటివారు.ఆహార భద్రతను కాపాడడంలో గ్రామాల అభివృద్ధిలో రైతుల పాత్ర అమూల్యమైనది.వర్షాలు,ప్రకృతి విపత్తులు వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ రైతులు దేశానికి ఆహారం అందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా మండలంలో రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.

# గీతాంజలి పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహణ





మహబూబాబాద్,డిసెంబర్,23 జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్ )మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల వేషధారణలో పాల్గొని వ్యవసాయ పనులను ఆచరణాత్మకంగా వీక్షించారు పంటల సాగు, నేల సారధ్యం, నీటి పారుదల విధానాలపై అవగాహన పొందారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతుల గొప్పతనాన్ని చాటుతూ నృత్యాలు, ప్రసంగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ కోన కంచి రామకృష్ణ మాట్లాడుతూ,“రైతులే దేశానికి వెన్నుముక. రైతు లేనిదే మన జీవనం అసాధ్యం. రైతు పడే కష్టాల వల్లనే మనం ఈరోజు తృప్తిగా జీవించగలుగుతున్నాం. దేశ అభివృద్ధిలో రైతుల సేవ అమూల్యం. రైతే రాజు కావాలి” అని పేర్కొన్నారు అనంతరం రైతులను పుష్పగుచ్చాలతో సత్కరించారు విద్యార్థులు నేరుగా పొలాలను సందర్శించి వ్యవసాయ ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్, మమత, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల డిసెంబర్ 23, (నిజం చెపుతాం) సోమవారం కల్వకుర్తి దగ్గర ఒక గ్రామ పంచాయతీ సర్పంచి పదవి ప్రమాణస్వీకారానికి వచ్చిన ఎమ్మెల్సీ రాములు నాయక్ ను నక్షత్ర హోటల్ వద్ద కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశ్,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ,కౌన్సిలర్ చైతన్య చౌహాన్,కొత్త తండా సర్పంచి శంకర్ నాయక్,పోచమ్మగడ్డ తండా సర్పంచి శ్రీకాంత్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగ్య నాయక్,గోపాల్ నాయక్,గిరిజన సంఘాలు, ఉపధ్యాయ సంఘాలు తదితరులు కలిశారు మొన్న జరిగిన ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు



# సెయింట్ పాల్స్ హైస్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జడ్చర్ల డిసెంబర్ 23, (నిజం చెపుతాం) పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఉన్న సెంట్ ఫాల్స్ హై స్కూల్లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగకు ముందస్తుగా పాఠశాలలో విద్యార్థులతో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ కే. సిల్వా రెడ్డి, పాస్టర్ కే. రాజారెడ్డి, కరస్పాండెంట్ కే. మర్రెడ్డి, ప్రిన్సిపాల్ బాలకిషోర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అతిథులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించింది. విద్యార్థులకు క్రీస్తు సందేశాన్ని వినిపించడంతో పాటు వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారి విద్యార్థుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహెూవా జన్మ వృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించిన దృశ్య రూపకం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అలాగే ఏసుక్రీస్తును స్తుతిస్తూ విద్యార్థుల బృందం పాడిన గీతాలు ఉత్సాహాన్ని నింపాయి. క్లాస్ వారీగా విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే. సిల్వా రెడ్డి, పాస్టర్ కే. రాజారెడ్డి, కరస్పాండెంట్ కే. మర్రెడ్డి, ప్రిన్సిపాల్ బాలకిషోర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయురాలు రజిత రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# న్యాయం చేయమంటే అక్రమ కేసులు పెట్టారు

మహబూబాబాద్, 23,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) నాడు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఇంటి మీద పనిచేస్తున్న కార్మికుడు భూముల వీరన్న మరియు రాజస్థాన్ వలస కార్మికుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మరణించగా సాయం చేయమని నాడు మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళన చేస్తే మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఉద్యమకారులపై అక్రమంగా కేసులు పెట్టించాడని అన్నారు పోరాట ఫలితంగా కార్మికులకు న్యాయం జరిగిందన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు కోర్టుకు హాజరైన వారిలో పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ తండ సందీప్ కొత్త హేమంత్, మంద శంకర్ తండా పెద్దులు రాందాస్ బిక్షపతి చంద్రమౌళి హాజరైనారు.




# కమ్యూనిస్టుల ఇలాకాలో కాంగ్రెస్ జెండా రెపరెపలు.

మహబూబాబాద్ జిల్లా,గార్ల, డిసెంబర్ 23, నిజం న్యూస్: –గార్ల మండలం మద్ది వంచ గ్రామపంచాయతీలో వామ పక్షాల్లో పని చేసిన మేము, పంచాయతీ అభివృద్ధి కొరకు, అధికార పార్టీ అయిన కాంగ్రెస్ లో జాయిన్ అయి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, ఆ ఉద్దేశంతో స్థానిక ఎన్నికల్లో మేము జాయిన్ అయిన వారము, యూనిట్ గా ఉండి, మేము చేసిన అభివృద్ధిని చూసి అనేక సంవత్సరాలుగా సిపిఐ, న్యూ డెమోక్రసీ గెలుపొందే మా మద్ది వంచ గ్రామ పంచాయతీలో ఈసారి కాంగ్రెస్ బిఆర్ఎస్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు ప్రమీలను సర్పంచ్ గా, బిఆర్ఎస్ తరపున ఉపసర్పంచిగా భూక్య కైలాను గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగురవేశామని గార్ల మండల కాంగ్రెస్ నాయకులు మద్దివంచ సిపిఐ, న్యూ డెమోక్రసీ, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌని నాగరాజు, మైబెల్లి, మండల కేంద్రమైన గార్ల కాంగ్రెస్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇది జీర్ణించుకోలేక కమ్యూనిస్టు నాయకులైన వారు విమర్శ ఆత్మ విమర్శ చేసుకోకుండా సిపిఐ న్యూ డెమోక్రసీ నుంచి వచ్చిన నాయకులను, కార్యకర్తలను, భవిష్యత్తులో అనేక ఇబ్బందుల పాలు చేస్తామని అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, గతంలో లాగా ప్రస్తుతం రాష్ట్ర కేంద్ర జిల్లాలలో కమ్యూనిస్టు విధానాలు, పద్ధతులు ఇప్పుడున్న నాయకత్వం వహించడం లేదని, కమ్యూనిస్టు పార్టీలు కూడా బూర్జువా పార్టీ ల కంటే నియంతృముగా తయారవుతున్నందున చివరకు అధికార పార్టీలో వెళ్లి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని పాల్గొన్న నాయకులు గుగులోతు ప్రమీల ఉపసర్పంచ్ భూక్య కైలా పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయమ్మ సిహెచ్ నరసయ్య శ్రీనివాస్ బాబురావు నయుం నల్లబల్లి చంద్రయ్య నల్లబెల్లి చంద్రయ్య రమణ సుధాకర్ చిర్ర నరేష్ ఆంజనేయులు రోశయ్య రమణ రమేష్ తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్ లో ఉన్న మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

మహబూబాబాద్, 23,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)సోమవారం తెలంగాణ ప్రభుత్వం బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు దాదాపు 365.84 కోట్ల రూపాయలు విడుదల చేసి, కొద్దిపాటి ఉన్న మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు మాత్రం విడుదల చేయలేదు మైనార్టీలలో అత్యధిక విద్యార్థులు దిగువ మధ్యతరగతి, పేదరికంతోనే ఉంటారు. అలాంటి విద్యార్థులకు ఏళ్ల తరబడి ఉపకార



వేతనాలు చెల్లించక పోవడంతో వాళ్ల చదువులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు సైతం విడుదల చేయాలని కోరుతున్నాను అహ్మద్ ఖాన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసి.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ని అందించిన హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్

జడ్చర్ల డిసెంబర్ 22, (నిజం చెపుతాం) గంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి %-% 6 మంది, 6వ తరగతి %-% 6 మంది విద్యార్థులకుగురుకుల్ ఎంట్రన్స్ టెస్ట్‌కు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను “హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్” ఆధ్వర్యంలో చుక్క కిషోర్ స్పాన్సర్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో హెల్పింగ్ హార్ట్స్ కుటుంబ సభ్యులు,గ్రామ యువత ,పెద్దలు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది..గ్రామంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించనుంది.




# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 23(నిజం చెపుతాం) పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి లచ్చమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్ మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య అల్లంశెట్టి పరశురాములు సుంకరి రామచంద్రు సుంకరి పరుశురాములు ఆకుల వెంకయ్య, మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్ మాజీ వార్డ్ మెంబెర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పరశురాములు,ముత్తినేని సత్యనారాయణ, శెట్టిపల్లి కుమార్, బూడిది నరసింహ, వడ్డెబోయిన వెంకటేష్ ఆకుల సత్తయ్య కొత్తపెల్లి కృష్ణమూర్తి కొత్తపెల్లి సత్తయ్య,లక్కర్స్ సత్యనారాయణ గజ్జెల్లి జానీ కొత్తపెల్లి కృష్ణమూర్తి గజ్జెలి శ్రీరాములు,గజ్జెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి పవన్ ఓర్సు యాదగిరి ఓర్స్ నవీన్ గజ్జెల్లి ఎల్లయ్య గజ్జెల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డిని సన్మానించిన వార్డు సభ్యులు సామ నరేందర్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 23(నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన ఎర్ర సోమిరెడ్డిని పల్లెర్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనిమిదోవ వార్డు సభ్యులు సామ నరేందర్ రెడ్డి వారిని సన్మానించి హార్దిక శుభాకాంక్షలు



తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఎర్ర నవీన్ రెడ్డి లింగస్వామి హరీష్ మల్లేష్ హరికిషన్ శశి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పోతిరెడ్డిపల్లి గ్రామానికి ఐదు సంవత్సరాలు ఉచిత మంచి నీళ్లు

**- ఫైల్ పై సంతకం చేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్**




ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 23(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ యాదవ్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు వారు గెలిస్తే ఐదు సంవత్సరాలు ఉచితంగా మంచి నీళ్లు అందిస్తా అని మాట ఇచ్చారు ఇచ్చిన మాటను నిలబెడుతూ నేడు ఫైల్ పై తోలి సంతకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు.ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తా అన్నారు.

## ఘనంగా గణిత ఉపాధ్యాయునికి సన్మానం





డిండి డిసెంబర్ 23 నిజంచెపుతాం డిండి మండల కేంద్రంలోని ఆల్ఫా మోడల్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయుడు ముడి లింగమయ్యను విద్యార్థులు శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని కొనియాడారు. గణిత ఉపాధ్యాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడని, ప్రతి నిత్యం అందరు కూడా గణితాన్ని ఇదోరకంగా ఉపయోగిస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్, సినీ, భార్గవి, కీర్తి, మహర్జున, పూజ, సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి


**-తెలంగాణ ఉద్యమకారుడు, భారత్ బచావో నాయకుడు గాదె ఇన్నయ్య అక్రమ అరెస్టును ఖండించండి -ప్రజా సంఘాలు**



వలిగొండ డిసెంబర్ 23 (నిజం చెపుతాం) వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ వలిగొండ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28,29న జరిగే టిపిఎఫ్ రాష్ట్ర నాలుగోవ మహాసభల కరపత్రాలు మంగళవారం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కావలి యాదయ్య, మండల కమిటీ కన్వీనర్ రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధన ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ క్రియాశీల పాత్ర నిర్వహించిందని మలిదశ ఉద్యమ సందర్భంలో తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్య కార్యచరణ కమిటీ గా ఆ తర్వాత 2009 డిసెంబర్ ప్రకటన వచ్చి వెనుకకు వెళ్ళిన సందర్భంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమానికి ఎదురవుతున్న ఆటంకాలను గమనించి 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్, ఆకుల భూమయ్య, ప్రజాస్వామిక ఉద్యమకారుల నేతృత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ గా ఆవిర్భవించింది. ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణే లక్ష్యంగా పోరాడాలని ఈ రాజకీయ పార్టీల పొత్తులు లాబింగ్ తో తెలంగాణ రాదని కేవలం పార్లమెంటు బిల్లు ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తామని అందుకోసం నిరంతర పోరాటం అవసరమని గుర్తించి అనేక ఉద్యమ శక్తులను సంఘాలను విద్యార్థి ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చి ఊరు ఊరు తిరిగి తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ముందు వరుసలో ఉండి నడిపిందని అందుకోసం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జనసభ నుండి మొదలుపెడితే తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యేవరకు ఆ తర్వాత కూడా అనేక త్యాగాలకు సిద్ధపడుతూ కామ్రేడ్ బెల్లి లలిత, కనకాచారి, ఆకుల భూమయ్య, పులిమామిడి మద్దిలేటి వంటి వారిని ఎందరినో కోల్పోయినా కూడా ప్రజల ఆకాంక్ష అయిన ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమాన్ని కాపాడుకుంటూ వచ్చిందని రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమంలో భాగమైన మౌలిక ఆకాంక్షల హక్కుల సాధన కోసం నిరంతరం ఇక్కడ ప్రభుత్వాలను నిలదీసి పోరాడుతున్న సందర్భంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొంది చివరకు గత ప్రభుత్వం టీపీఎఫ్ పై నిషేధాన్ని విధించి రాష్ట్ర కమిటీ నాయకులపై కేసులు పెట్టి నెలలు, సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధించింది అయినా కూడా నిర్బంధాన్ని ఎదిరించి తిరిగి నిలబడి శక్తిని కూడగట్టుకొని పోరాడుతుంది. ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిసెంబర్ 28,29 తేదీలలో హైదరాబాదులో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలు ప్రజాసామిక వాదులు మేధావులు రచయితలు పాల్గొని తెలంగాణ ప్రజాస్వామిక హక్కుల పోరాటంలో ముందు నడవాల్సిందిగా పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారులు, భారత్ బచావో నాయకుడు ప్రజాస్వామికంగా తన గొంతును వినిపిస్తున్న గాదె ఇన్నయ్య ను (ఎన్ఐఏ) పోలీసులు అక్రమంగా నిర్బంధించి మంగళవారం ఉదయం అరెస్ట్ చేయడాన్ని ప్రజా సంఘాల నాయకులు ఖండించారు. బేషరతుగా గాదె ఇన్నయ్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు కందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ వాంకుడోత్ రాజు నాయక్‌కు శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**




సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 23,(నిజం చెబుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భాగంగా నారాయణపురం మండల పరిధిలోని వాచ్య తండా గ్రామానికి ఉప సర్పంచ్ గా గెలుపొందిన వాంకుడోత్ రాజు నాయక్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడి, పార్టీ జెండాను భుజాల మీద మోసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడ్డాడని ఆయన కష్టానికి నేడు సరైన స్థానం దక్కిందని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్రి నరసింహ,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

## టంగుటూరి జెడ్పీ ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ బహుమతి

ఆలేరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం) శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జూనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరి జిల్లా ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అందే కావ్యకు ఈ అవార్డు లభించగా,కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏడి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా విద్యార్థిని అందే కావ్యను,గైడ్ టీచర్ డి.కుమార్ స్వామిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు.అలాగే నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,ఏఏపీసి చైర్మన్ మరియు సభ్యులు,గ్రామ పెద్దలు విజేతలను ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయం విద్యార్థుల కృషికి,ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని పలువురు పేర్కొనగా,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబర్చాలని విద్యార్థిని ఆశీర్వదించారు.



## సాధువెల్లి సర్పంచ్ ప్రసాద్ ను సన్మానించిన మంత్రి అడ్లూరి,విప్ బీర్ల అయిలయ్య




యాదగిరిగుట్ట,డిసెంబర్ 23(నిజంచెపుతాం) గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంతో మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని సాధువెల్లి సర్పంచ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సాధువెల్లి సుంకె ప్రసాద్, ఉపసర్పంచ్ డొంకెన శ్రీకాంత్ గౌడ్ లను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డొంకెన బాలరాజు గౌడ్,డొంకెన గణేష్ గౌడ్, దుబ్బాసి కుమారస్వామి, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేశం, బడే పరుశు రాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బండి పృథ్వి రాణి శ్రీనివాస్‌కు సన్మానం



ఆలేరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సాయిగూడెం వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి విజయం సాధించిన బండి పృథ్వి రాణి శ్రీనివాస్‌ను బిఆర్ఎస్ గ్రామశాఖ తరపున శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ ఉదరి రాములు,మొగుళ్ల దేశాయిరెడ్డి,మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి,ముద్దేపాక లక్ష్మయ్య,పుట్ట పవన్,గోపు మహేందర్ రెడ్డి,ముద్దేపాక నరసయ్య,అంజద్,గంగాధరి సత్తయ్య,సంఘీ స్వామి,కళ్లెం రవి,ఆలేటి నరసయ్య,గంగాధరి రాజు,బొప్పాపురం వెంకటేష్,బొడ్డు మహేందర్,ముద్దేపాక రత్నాకర్,మక్బుల్,గోవిందు బిక్షపతి, బోగారం మురళి, ముద్దేపాక రాణి, ముద్దెపాక రమ్యతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చొల్లేడు సర్పంచ్ కదిరే లింగయ్యను సన్మానించిన గ్రామ సభ్యులు




మునుగోడు,డిసెంబర్ 23(నిజం న్యూస్) మునుగోడు మండలం చొల్లేడు గ్రామ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థు విజయం సాధించడంతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. నూతన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేరి రవీందర్, బుడిగపాక రాంబాబు, వంగూరు శంకరయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు...

## సఖి సెంటర్ 181 సేవలను వినియోగించుకోవాలి




ఆలేరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం) మహిళల భద్రత,హక్కుల పరిరక్షణ దిశగా అలేరు పట్టణంలో సఖి సెంటర్ (వన్ స్టాప్ సెంటర్) హెల్ప్‌లైన్%-%181 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సేవల సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు ఎలాంటి హింస,వేధింపులు లేదా అన్యాయాలకు గురైన సందర్భాల్లో భయపడకుండా వెంటనే హెల్ప్‌లైన్ 181 ను సంప్రదించాలని సూచించారు.సఖి సెంటర్ ద్వారా బాధిత మహిళలకు తక్షణ వైద్య సహాయం,న్యాయ సలహా,మానసిక కౌన్సెలింగ్,పోలీస్ సహాయం వంటి సేవలు ఒకేచోట అందించబడతాయని వివరించారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించి ప్రాణరక్షణ చర్యలు చేపడతాయని తెలిపారు.మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని,అవసరమైనప్పుడు ఈ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సఖి సెంటర్ సేవలు,హెల్ప్‌లైన్ 181 మరియు 108 అంబులెన్స్ సేవలపై అవగాహన పొందారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు






ఆలేరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం) ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుండ్లగూడెం గ్రామానికి చెందిన రైతులు బొప్పిడి పాపిరెడ్డి,సిలువేరు బాలరాజులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించగా,విద్యార్థులు రైతుల ప్రాముఖ్యతపై తమ ఆలోచనలను చక్కగా వ్యక్తపరిచారు.అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు,పాటలు ప్రేక్షకులను అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముకలని,వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు.రైతుల పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత,జ్ఞాన ప్రసూన,శంకరయ్య,ఎస్.రాధిక,శ్రీధర్,మల్లేశం,కవిత,జ్యోత్స్నతో పాటు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గ్రామంలో ప్రజా సమస్యలే లక్ష్యంగా ముందుకు సాగుతాం

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి**





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22,(నిజం చెపుతాను):సంస్థాన్ నారాయణపురం నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి,మండల కేంద్రంలో 5,4,3, వార్డుల ప్రధాన సమస్యగా ఉన్నటువంటి గ్రామానికి అనుకొని ఉన్న కందకం సమస్య.ఈ కందకంలో గ్రామంలోని సగానికి పైగా డ్రైనేజీ మురికి నీరు,వ్యర్థాలు స్టోర్ అవుతున్నాయి.దీనివల్ల కందుకానికి ఆనుకుని ఉన్న చుట్టుపక్కల ఇల్ల ప్రజలు విషపూరితమైనటువంటి పాములు,దోమలు,వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి ఈ యొక్క సమస్యను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,దృష్టికి తీసుకువెళ్లి,దీనికి శాశ్వత పరిష్కారం చేయిస్తానని హామీని ఇచ్చారు.మొదటగా దోమలు రాకుండా పాములు రాకుండా బ్లీచింగ్, ఫాగింగ్,చేయిస్తానని హామీని ఇచ్చారు.సర్పంచ్ హామీతో కాలనీవాసులు ప్రజలు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# నాడు భర్త.. మొన్న భార్య

**- అమీన్‌నాబాద్‌లో దంపతుల హ్యాట్రిక్ విజయం.**



చెన్నారావుపేట డిసెంబర్ 23 (నిజం చెపుతాం న్యూస్):చెన్నారావుపేట మండలంలోని అమీన్‌నాబాద్ గ్రామంలో ఒక కుటుంబానికి చెందిన వారు వరుసగా రెండోసారి గ్రామ పాలన బాధ్యతలు చేపట్టడం విశేషంగా మారింది. గత ఎన్నికల్లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన భర్త, ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఆయన భార్య సర్పంచ్‌గా గెలుపొందడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.గత ఎన్నికల్లో గ్రామంలో 2వ వార్డు సభ్యుడిగా గెలుపొందిన భర్త, ప్రస్తుత ఎన్నికల్లో ఆయనే సతీమణి మమతకు మద్దతుగా నిలిచి విజయానికి దోహదపడ్డారు. ఈ విజయంతో ఆ దంపతులు గ్రామ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.విజయం అనంతరం ఈ దంపతులు పాత్రికా మాధ్యమాలకు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిజాయితీగా పని చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# మణికంఠకు అభినవ యూత్ ఆర్థిక సాయం







భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (నిజం చెపుతాం) పోచంపల్లి పట్టణం అభినవ యూత్ అధ్యరంలో %ఙూా% వారి సౌజన్యంతో పద్మనగర్ రైస్ మిల్ లో ఉంటున్న మణికంఠ మరియు వాళ్ల తండ్రికీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఒక సంవత్సరం మంచానికి పరిమితి కాగా వాళ్ల కుటుంబ పోషణ కోసం యూత్ తరుపున 75 కేజీల బియ్యం, నిత్యావసరాల వస్తువులు మరియు మెడికల్ మందులు అందజేయడం జరిగింది. అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి 3 నెలకి ఇదే విధముగా వారికీ కావాల్సిన నిత్యఅవసరాలు, మెడికల్ మందులు సంవత్సరం కాలం పాటు అందిస్తాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ క్రీడాల కార్యదర్శి బిజ్జ బాలకృష్ణ, గంజి నర్సింహా, మరియు కాలనీ వాసులు రచ్చ కరుణాకర్, ఆడెపు రాజశేఖర్, కుసుమ సాయి,రచ్చ రాజారవీంద్ర, మనీపూరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన టేకులకుంట తండ సర్పంచ్ మాలోత్ విజయ-ప్రతాప్ సింగ్‌కు సన్మానం.



నెక్కొండ 23 డిసెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్ ):నెక్కొండ మండలం టేకులకుంట తండ గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మాలోత్ విజయ%-%ప్రతాప్ సింగ్‌లను నెక్కొండ మండలం లంబాడీ జె.ఏ.సి కన్వీనర్ భూక్యా వెంకన్న%-%మమత దంపతులు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కృషి చేస్తూ ప్రజల విశ్వాసం పొందినందుకు ఈ సన్మానం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# వేదసార ప్రబోధనతో ట్రూత్ వివేకామృతం వార్షికోత్సవాల నాల్గవ రోజు



బిక్కవోలు డిశంబర్ 23(నిజం చెపుతాం న్యూస్) బిక్కవోలు మండలం బలభద్రపురంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాల నాల్గవ రోజు మంగళవారం ఉదయం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ట్రూత్ వివేకామృతం సాధకులు నృత్యగీతికలు, మేళతాళాలు, హర్షధ్వనుల నడుమ గురువైన శ్రీ వివేకానందని వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం శ్రీ వివేకానందమహర్షులు ఉపదేశించిన మాండూక్యోపనిషత్‌లోని ముఖ్యమైన శ్లోకాలు,వాటి అంతరార్థాలను సవివరంగా ప్రబోధించారు. వేదసారాంశాలను విశదీకరిస్తూ, మాధవుడు మానవుడిగా భూతలానికి వచ్చి మళ్లీ మానవుడు మాధవుడిగా ఆదిపురుషుడిగా లోకానికి మార్గదర్శనం చేసిన మన యదార్థ రామాయణ తత్త్వాన్ని శిష్యులకు వివరించారు.ఈ ఆధ్యాత్మిక సుజ్ఞాన కార్యక్రమానికి భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఆస్ట్రేలియా, అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల నుండి కూడా సాధకులు హాజరై సుజ్ఞానాన్ని అవగాహన చేసుకుంటున్నారు. మన సనాతన సాంప్రదాయ వారసులైన ప్రతి భారతీయుడూ ఈ సుజ్ఞానాన్ని నేర్చుకోవాలని శ్రీ వివేకానంద పిలుపునిచ్చారు.

# శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా సుర్వి యాదయ్య గౌడ్





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 23,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామపంచాయతీలో గల శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయములకు సోమవారం రోజున నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో నూతన చైర్మన్ గా సుర్వి యాదయ్య గౌడ్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నాభి శిల బొడ్రాయి అభిషేకం చేయడం జరిగింది.అనంతరం గ్రామ పెద్దలు మరియు పాత కమిటీ మెంబర్స్ సమక్షంలో సుర్వి యాదయ్య గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు,గ్రామ పెద్దలు,పాత కమిటీ మెంబర్లు,తదితరులు, పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 23..,నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్,రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన గ్రామ ఉద్యానవన సహాయకారిణి నిర్వహణలో డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రైతులు,కౌలు రైతుల అభినందన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సేవను, కృషిని గుర్తించే ప్రత్యేక దినంగా,మాస్వెల్ చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని,జాతీయ రైతు దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని, మన దేశం వ్యవసాయాధారిత దేశమని 50 శాతం పైగా జనాభా దీనిపై ఆధారపడుతున్నారని, భారత దేశ జి.డి.పి.వ్యవసాయం 15శాతం నుండి 18శాతం సహకరిస్తుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల స్వయం సమృద్ధి పై దృష్టి సారించి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి వ్యవసాయ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక రైతుల సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కొనియాడుతూ,అందరూ కలసి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా విచ్చేసిన గ్రామ పెద్దలు రైతులు చింతపల్లి వీరభద్రరావు,చోడిశెట్టి వీరభద్రరావు,కౌలు రైతు రమణ తదితరులను సర్పంచ్ ఘనంగా సత్కరించి వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా పస్మాంద ముస్లిం ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ రసూల్ ఎన్నిక

**- పేదలు, వెనుకబడిన వర్గాల సేవకు కట్టుబాటు**



జడ్చర్ల డిసెంబర్ 23, (నిజం చెపుతాం)ఆలిండియా పస్మాంద ముస్లిం ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రముఖ సామాజిక నేత మహ్మద్ రసూల్ (తండ్రి: మహ్మద్ ఖ్వాజా, హైదరాబాదు) ను ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని అసోసియేషన్ వ్యవస్థాపకుడు మరియు ఫౌండేషన్ చైర్మన్ ఫకీర్ జ్హియాన్గర్ పాషా జడ్చర్లలోని తన కార్యాలయంలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.ప్రకటనలో మహ్మద్ రసూల్ అనేక సంవత్సరాలుగా పేదలు, వెనుకబడిన మరియు నిరుపేద వర్గాల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై లోతైన అవగాహనతో పాటు, సేవాభావం కలిగిన నాయకుడిగా ఆయనను ఈ కీలక జాతీయ బాధ్యతకు ఎంపిక చేసినట్లు తెలిపారు.ఫకీర్ జ్హియాన్గర్ పాషా మాట్లాడుతూ, సమాజంలో ఎంతోమంది సేవలు చేస్తున్నప్పటికీ మహ్మద్ రసూల్ ప్రత్యేక శ్రద్ధ, నిజాయితీ మరియు అంకితభావంతో సామాజిక సేవలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ బాధ్యతను న్యాయం, పారదర్శకతతో నిర్వహిస్తూ సంస్థను జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహ్మద్ రసూల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించినందుకు ఫకీర్ జ్హియాన్గర్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ లక్ష్యాలకు అనుగుణంగా పేదలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కూటమి పాలనలో గ్రామ స్వరాజ్యం-కేంద్రం ప్రశంసలపై హర్షాతిరేకాలు

కాకినాడ, రూరల్, డిసెంబర్ 23(నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ముఖచిత్రాన్ని మారుస్తోంది. అభివృద్ధి ఫలాలను అట్టడుగు స్థాయికి చేరవేయడమే లక్ష్యంగా సాగుతున్న ఈ పాలనపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసల జల్లు కురిపించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక విప్లవం మొదలైందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామసభలకు ప్రాధాన్యతనిస్తూ, ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయడం ద్వారా పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో పనులను ఎంపిక చేయడం, జవాబిదారీతనంతో నాణ్యమైన పనులను పూర్తి చేయడం ఈ ప్రభుత్వ ప్రత్యేకతగా నిలుస్తోంది. ఉపాధి హామీ పథకంలో అవినీతికి తావులేకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 87.10 లక్షల మంది కార్మికులకు కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి, బోగస్ కార్డులకు చెక్ పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో 91 శాతానికి పైగా ఉపాధి కార్మికులు క్రియాశీలకంగా పనిలో పాల్గొనడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సుమారు 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా, రూ. 4,430 కోట్ల వేతనాలను నేరుగా చెల్లించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో ఉపాధి హామీ పథకం కేవలం పనులకే పరిమితం కాకుండా, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తోందని, అందుకే కేంద్రం నుండి ఈ గుర్తింపు లభించిందని అడబాల స్పష్టం చేశారు.



# అన్నవరం ఈఓ పై వేటు...



నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో ):అన్నవరం దేవస్థానం విషయంలో జరిగిన పలు అవినీతి అక్రమాలకు సంభందించిన విషయంలో, “నిజం చెపుతాం వార్తకు”రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంభందించిన అధికారిని విధుల నుంచి తొలగించడం జరిగింది.

# సెక్యూరిటీ,శానిటేషన్ కార్మికులకు 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలి





**- మంచిప్రభుత్వం వచ్చిందన నమ్మం. మహిళాలనువేధింపులు గురి చేసే వ్యక్తులను ప్రోత్సహించకండి.**

కాకినాడ,డిసెంబర్ 23(నిజం ప్రతినిధి): ఏపీ మెడికల్ కాంట్రా క్ట్ ఎంప్లాయిస్ మరియు సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ జిజిహెచ్ కమిటీ అధ్యక్షులు కె.వి.రామయ్య ఆధ్వర్యంలో మంగళవారం సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంపుదలపై, వారి సమస్యలపై ఉదయం మస్టర్ సమయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ జూన్ నెల నుండి ప్రారంభమైందని, ఆనాటి నుండి నేటి వరకు సెక్యూరిటీ గార్డ్ సమస్యలు పరిష్కరించడంలో కాంట్రాక్టర్ పూర్తిగా విఫలమయ్యారని, అదనపు డ్యూటీల బకాయి వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని, క్యాజువల్ లీవ్స్ అమలు చేయాలని, 138 జీవో ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సామాన్య, వైద్య విధాన, ఏరియా, సిహెచ్, పిహెచ్సి ఆసుపత్రులలో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులకు 18600రూ మంజూరు చేయాలని, కాకినాడ జిజిహెచ్ శానిటేషన్ కార్మికులకు 14760 ఇస్తున్నారని, కానీ సెక్యూరిటీ గార్డ్స్ కు కేవలం 12100 రూ. మాత్రమే మంజూరు చేస్తున్నారని, చాలీచాలని జీతాలతో అర్థాకులతో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు సంక్రాంతి లోపు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారుమహిళలను లైంగిక వేధింపులకు గురి చేసే వ్యక్తుల పై క్రమశిక్షణ చర్యలు చేపట్టకుండా శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ వారు యధావిధిగా విధుల్లోకి చేర్చుకుంటే యూనియన్ ఆధ్వర్యంలో పనులు నిలుపుదల చేస్తామని, మహిళల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జాన్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయుడు అప్పారావు, కోశాధికారి మధు, రమణమ్మ, లోవ కాటూరి రాజు, వెంకటేష్, మీ రాబి, శ్రీవల్లి, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థల్లో ఘనంగా కిసాన్ దివాస్ వేడుకలు



అనపర్తి డిసెంబర్ 23 (నిజం చెపుతాం న్యూస్)దేశానికి అవసరమైన ఆహారాన్ని పండిస్తూ వెన్నుముకలా నిలిచే రైతులను గౌరవించే ఉద్దేశంతో నారాయణ విద్యాసంస్థల్లో ఏజీఎం అలీషా ఆధ్వర్యంలో కిసాన్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి పిల్లలు రైతులు, పల్లెటూరి అమ్మాయిల వేషధారణలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం పిల్లలను బస్సులో సమీపంలోని పొలాలకు తీసుకెళ్లి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడించే అవకాశం కల్పించారు. వ్యవసాయంలో రైతులు పడే కష్టాలు, దేశానికి వారు అందిస్తున్న అమూల్యమైన సేవల గురించి ప్రిన్సిపాల్ నందకుమార్ పిల్లలకు చక్కగా వివరించారు.తదుపరి ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి పాల్గొన్న పిల్లలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు యూత్ సభ్యులు



ఇల్లంతకుంట డిసెంబర్ 23(నిజం చెపుతాం)తిప్పాపూర్ గ్రామానికి చెందిన దమ్మని అరవింద్ (20) ఇటీవల మృతి చెందగా భీం ఆర్మీ యూత్ అంబేద్కర్ సంఘం సభ్యులందరర్ కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.క్వింటల్ బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో
యూత్సభ్యులు.భాను,అజయ్,వేణు,ఆనంద్,అనిల్,వేణు,బూపతి,రాజు,మహేష్,సుమన్,శ్రీకాంత్,వంశీ,శ్రీనివాస్,అజయ్,వినయ్,మను,వంశీ,అభి,విష్ణు,శ్రీహరి,పవన్,గణేష్,మున్నా అనిరుద్ ,తదితరులు పాల్గొన్నారు.

# 22 మంది మావోయిస్టుల లొంగుబాటు




చర్ల,డిసెంబర్23(నిజం చెపుతాం):మాల్కానగిరి జిల్లా పోలీసుల ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరి వద్ద నుంచి 9 తుపాకులు, 14 టిఫిన్ బాంబులు, పేలుడు పదార్థాలు,ఇతర మావోయిస్టు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు పోలీస్ డీజీ వై.బీ. ఖురానియా సమక్షంలో వీరంతా లొంగిపోయారు.ఈ విషయమై జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలీస్ డీజీ, డీఐజీ కన్వర్ విశాల్ సింగ్, మాల్కానగిరి జిల్లా కలెక్టర్ సోమేశ్ ఉపాధ్యాయ, మాల్కానగిరి ఎస్పీ వినోద్ పాటిల్ హెచ్.తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడించారు.మావోయిస్టు పార్టీ తన చివరి శ్వాస తీసుకుంటోందని పోలీస్ డీజీ పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో కొనసాగుతున్న వారు హింస మార్గాన్ని విడిచిపెట్టి లొంగిపోవాలని పిలుపునిచ్చారు. హింసను వదిలి లొంగిపోతే, ప్రభుత్వ నుండి పునరావాసంతో పాటు వివిధ రకాల సహాయాలు అందిస్తామని తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 2 కోట్ల 25 లక్షలకు పైగా బహుమతి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. లొంగిపోయిన అనంతరం ప్రభుత్వ విధానాల ప్రకారం వారందరికీ పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు. 22 మందిలో ఇద్దరు ఆంధ్ర%-%ఒడిశా సరిహద్దు జోనల్ కమిటీ సభ్యులుగా ఉండగా, మిగిలిన 20 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందినవారిగా తెలిపారు. వీరిలో కుఖ్యాత మావోయిస్టు నేత డీసీఎం లింగే కూడా ఉన్నాడు. గతంలో జరిగిన అనేక పెద్ద మావోయిస్టు హింసాకాండల్లో వీరు పాల్గొన్నట్లు తెలిపారు.బీఎస్ఎఫ్ డీఐజీ విజయ్ సిన్హా, డీఐజీ కేవీ సింగ్, ఎస్ఐడబ్ల్యూడీ డీఐజీ సంజీవ్ పాండా, యాంటీ నక్సల్ ఆపరేషన్స్ డీఐజీ అఖిలేశ్వర్ సింగ్, మాల్కానగిరి ఎస్పీ వినోద్ పాటిల్, జిల్లా కలెక్టర్ సోమేశ్ ఉపాధ్యాయ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.....

## కొత్త ఏడాదిలో ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ పై కొత్త బాదుడు

ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ వాడుతున్న వారికి కొత్త ఏడాదిలో చార్జీల మోత మోగనుంది. ఆన్ లైన్ గేమింగ్, యూపీఐ వ్యాలెట్ లలో నగదు జమ చేస్తే చార్జీ వసూలు చేయనున్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ పేర్కొంది. క్రెడిట్ కార్డ్ చార్జీలలో పలు మార్పులు చేయనున్నట్లు ప్రకటించింది. రివార్డు పాయింట్ల విషయంలోనూ పలు మార్పులు చేయనుంది. వచ్చే ఏడాది జనవరి%-% ఫిబ్రవరి మధ్య కాలంలో ఈ మార్పులను విడతలవారీగా అమలులోకి తీసుకురానున్నట్లు పేర్కొంది. ఆనై లైన్ గేమింగ్ ప్లాట్ ఫారమ్ లలో జరిపే క్రెడిట్ కార్డు లావాదేవీలపై 2 శాతం, అమెజాన్ పే, పేటీఎం వంటి వ్యాలెట్లలో రూ.5 వేల కంటే ఎక్కువ నగదును లోడ్ చేస్తే 1 శాతం, రూ. 50 వేలకు మించి చేసే ట్రావెలింగ్ ఖర్చులపై 1 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు ఐసీఐసీఐ తెలిపింది. అంతేకాదు, ఐసీఐసీఐ బ్రాంచ్ లలో క్రెడిట్ కార్డ్ బిల్లును నగదు రూపంలో చెల్లిస్తే రూ.150 అదనంగా సమర్పించుకోవాల్సిందే.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు,

**- రాష్ట్ర విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి**

**- జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు**



నిజం న్యూస్ డిశంబర్ 23:(వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము) ఈనెల 28,29 న జనగామలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు,రాష్ట్ర విస్తృత సమావేశాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మారావుపేట హైస్కూల్లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు,రాష్ట్ర విస్తృత సమావేశముల గోడ పత్రికలను మండల విద్యాశాఖాధికారి ఎన్.వి.ఎస్.వాసవి దేవి,గెజిటెడ్ హెడ్మాస్టర్ బి.లక్ష్మా చేతులపై గోడ పత్రికలను(పోస్టర్స్) ' ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎన్.వి.ఎస్.వాసవి దేవి మాట్లాడుతూ విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం టీఎస్ యుటిఎఫ్ అని కొనియాడారు.అనంతరం మండల అధ్యక్షులు బాణోత్ రామ్ చంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 28న ఉదయం 9:30 గంటలకు జనగామ పట్టణంలో ఉపాధ్యాయుల మహాప్రదర్శన ఉంటుందని అనంతరం జరిగే ప్రారంభ సభలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క అనసూయ దనసరి, కొండా సురేఖ,ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య,ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి,జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడతారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య ఉపాధ్యక్షులు కె.శ్రీదేవి,జె.పుల్లయ్య, కోశాధికారి నరసింహారావు,తిమ్మారావుపేట ఇన్చార్జి హెచ్ఎం డి. నరసింహారావు, నాయకులు హీరాలాల్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సునీత, సాజీద సోనా భాయ్ ఝాన్సీ, నరసింహారావు, రవికుమార్, వెంకట నరసయ్య, సరస్వతి, రమేష్, ఇసాక్, సింగ్యా, రవి, యం.నాగేశ్వరరావు, శంకర్రావు, రాఘవరావు,హరియా నాయక్ జె.నాగేశ్వరరావు ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు మండలంలో నూతన సర్పంచులకు అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు వైరా నియోజకవర్గ బానోత్ మంజుల మదన్ లాల్

నిజం న్యూస్ డిసెంబర్ 23( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము) ఏన్కూరు మండలంలోని శ్రీరామగిరి, కేసుపల్లి, తిమ్మారావుపేట అక్కినాపురం తండా మేడిపల్లి గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల మదన్ లాల్ హాజరై వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మరియు పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బానోత్ మంజుల మదన్ లాల్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షిస్తూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.



## బ్రైట్ మైండ్స్ ప్లేస్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్ బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాంబాబు విద్యార్థులకు శాంతి, కరుణలకు ప్రతీక క్రీస్తు అన్నారు. క్రీస్తు ప్రాముఖ్యతను, క్రిస్మస్ పండుగ ఔనత్యాన్ని వివరించారు. అనంతరం చిన్నారులు వేసిన వేషధారణలు ఆకట్టుకుంది. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ రమాదేవి, గ్రీష్మ తదితరులు ఉన్నారు.


## కిసాన్ దివస్ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు గోవింద్‌కు ఉత్తమ రైతు అవార్డు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) నందు నిర్వహించిన కిసాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండలం అనంతారం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేసే రైతు మారిన్ని గోవింద్ కు ఉత్తమ రైతు అవార్డు ను అందజేశారుగత కొన్ని సంవత్సరాలుగా రసాయన ఎరువులు, పురుగుమందులు పూర్తిగా వినియోగించకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆదర్శ రైతుగా నిలుస్తున్న మారిన్ని గోవింద్, సబ్ సాయిల్ (అడుగు మట్టి) ఉపయోగించి మట్టి ద్రావణాన్ని తయారు చేసి పంటలపై పిచికారీ చేస్తున్నారు. అలాగే ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారుచేసిన ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, వెల్లుల్లి కషాయం, మారడాకు కషాయం వంటి సహజ ద్రావణాలను ఉపయోగిస్తూ పంటలను సాగు చేస్తున్నారు.తాను పండించిన వరి పంటను మరడించి నేరుగా వినియోగదారులకు విక్రయించడం ద్వారా మంచి లాభాలను గడిస్తూ, పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించిన కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కిసాన్ దివస్ సందర్భంగా ఉత్తమ రైతు అవార్డుతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి. భరత్, శివ, శరత్ లతో పాటు మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు పాల్గొన్నారు. అవార్డు సాధించిన రైతు మారిన్ని గోవింద్‌ను మణుగూరు మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి మరియు మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు అభినందించారు.

# ఉచిత నట్ట నివారణ మందులు పంపిణీ

డిసెంబర్ 23 (నిజం చెపుతాం) నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో ఉచిత నటల మందులు పంపిణీ చేయటం జరిగింది సుమారు 200 పైగా గొర్లు మేకలు నట్టల నివారణ మందులు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నటల నివారణ మందులు పంపిణీ చేసిన కొడిచర్ల గ్రామ సర్పంచ్ మొండి కవిత మరియు పోతంగల్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్ కుమార్ వి ఎల్ ఓ మంజుల సుధీర్ గౌడ్ పశువైద్య సిబ్బంది సతీష్ భూమేష్ గోపాలమిత్రులు దండే నాగేష్ దండే గంగారాం సురేష్ బీరుగొండ తదితరులు పాల్గొన్నారు



# చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తాం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 23 (నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ క్రింది రైతులకు యాసంగిలో చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తామని నల్ల వాగు ప్రాజెక్టులో నీళ్లు నిండుకుండలా ఉన్నాయని రైతులు అధైర్య పడకుండా పంట సాగు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండల పరిధిలోని నల్ల వాగు ప్రాజెక్టులో మంగళవారం నల్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీటిని రైతుల పంట సాగు కొరకు నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లవాగు ప్రాజెక్టులో నీళ్లు పూర్తిగా నిండు కుండలా ఉందని అధైర్య పడకుండా రైతులు పంట సాగు చేసుకోవాలని అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని కుడి ఎడమ కాలువలకు మరమ్మత్తులు చేయడంతో పంటకు నీళ్లు అందుతాయి అన్నారు. పంట సాగు చేసుకోవడానికి పూర్తిగా అనుకూలంగా ఉ ందని రైతులు తమ పంటలను వేసుకోవాలన్నారు గతంలో యాసంగి లో నీళ్లు అందక ఇబ్బందులు ఎదుర్కొన్నా రని ఇప్పుడు పూర్తిగా ప్రాజెక్టులో నీళ్లు ఉన్నాయని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్టు పూర్తిగా నిండి ఉందని రైతులు వారి సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శంకర్ సెట్, న్యాయవాది సంగన్న, సి డి సి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, శ్యామ్ ముదిరాజ్, బండారి సాయిలు, నరేందర్, సర్పంచులు, మోహన్ రెడ్డి, వీరచారి, రైతులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం.

**- అనిల్ కుమార్ యాదవ్.**





శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లు ఉ పాధ్యక్షులు దేవ్ రాజ్ జన్మదిన సందర్భంగా సహచర యూనియన్ సభ్యులతో కలిసి మసీద్ బండ లోని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ని ప్రత్యేకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ కు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. విచ్చేసిన కార్మికులకు భోజనం ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు ఆటో సంఘాల నాయకులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డ్ అందుకున్న జీహెచ్ఎం మన్మథ కిషోర్




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 23(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ విద్యా ప్రగతిని సాధిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణ ఖేడ్ ప్రభుత్వ పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నదుకు ఉమ్మడి మెదక్ జిల్లా ఉత్తమ పాఠశాల గా ఎంపిక చేసి ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డ్ ను పాఠశాల హెచ్ఎం మన్మథ కిషోర్ కు అందజేశారు.. హైదరాబాద్ లో నోవాటల్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో సిబిఐ మాజీ డైరెక్టర్ వి వి లక్ష్మీనారాయణ, కార్యక్రమం నిర్వాకులు సంధ్యా రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దడమే గుర్వుల బాధ్యత అన్నారు. అందుకోసం ప్రతినిత్యం కృషి చేసిన ఉపాధ్యాయులను సమాజం గుర్తించి వారి అడుగుజాడలో విద్యార్థులు నడవాలి అన్నారు. నూతన టెక్నాలజీని విద్యార్థులకు అందించేలా ప్రతి ఒక పాఠశాల కృషి చేయాలన్నారు.. ప్రత్యేకంగా నారాయణ ఖేడ్ ఉన్నత పాఠశాల ఎంపిక చేయడానికి 900 మంది విద్యార్థులు ఉండడంతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలతో పాఠశాల అభివృద్ధికి ప్రతినిత్యం కృషి చేయడం అన్ని రంగాలలో పాఠశాల ముందు ఉండడం కారణమని నిర్వాహకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్,చంద్రశేఖర ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి.

**- అనిల్ కుమార్.**





శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కాళ్ళ పై తాము నిలబడాలని షిర్డీ సాయి సేవా సమితి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ అన్నారు. అక్షయ శక్తి వెల్ ఫేర్ అసోసియేషన్, అక్షయ దాగా ఆధ్వర్యంలో బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని షిర్డీ సాయి బాబా దేవాలయ ప్రాంగణంలో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న వారు అదే పట్టుదలతో ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని సూచించారు. అక్షయ శక్తి సి ఈ ఓ. నారాయణ్ ఏబి అయ్యర్ మాట్లాడుతూ మహిళా సాధికారికత కోసం దేశ వ్యాప్తంగా 94 సెంటర్లలో 12 వేల మంది కి శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉ ండాలని, అందుకే ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నేర్చుకున్న విద్యను వృథా చేయకుండా తమ పక్కవారికి కూడా సహాయ పడాలని శిక్షకురాలు నాగమణి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కలిపి 2030 వరకు ఒక మిలియన్ మంది కి శిక్షణనివ్వడానికి ప్రణాళికలు వేసుకున్నామన్నారు. ఇప్పటికీ రెండు బ్యాచ్ లు పూర్తయ్యాయని త్వరలోనే మూడో బ్యాచ్ మొదలు పెడతామన్నారు. ఒక్కో బ్యాచ్ కు 60 మంది ఉంటారని, ఎవరైనా నేర్చుకోవాలనుకుంటే రావొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాం రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, యువరాణి, రాజేష్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మటన్ మార్కెట్ వద్ద సీసీ రోడ్డు భూమి పూజలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పట్టణాభివృద్ధి దిశగా ప్రభుత్వం మౌలిక సదుపాయాల విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మటన్ మార్కెట్ ప్రాంతంలో నిర్మించనున్న సీసీ రోడ్డు వల్ల వ్యాపారులు, స్థానిక ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ప్రయాణించగలుగుతారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, మణుగూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, వ్యాపారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు.

# నీలం మదును మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ ఓబీసీ.

ం



శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్ ఆయన కమిటీ సభ్యులు గోపనపల్లి యువత తో కలిసినా ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమన్వయకర్త జి.కిరణ్ కుమార్ కలిసి నీలం మధు నిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, ముఖ్యంగా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలపై తీవ్రంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, 42% బీసీ రిజర్వేషన్లు, ఉపాధి, విద్య, సంక్షేమ పథకాల అమలుకు పార్టీ కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉ ద్యమాలు, పోరాటకార్యక్రమాలు చేపడతామని, ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని ఈ సందర్భంగా నేతలు తెలియజేశారు. ఈ సమావేశం ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచుతుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ విజయానికి ఇది కీలక అడుగుగా నిలుస్తుందనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఫర్నిచర్‌కు ఆర్థిక సహాయం

**- 25 వేలు అందజేసిన కొర్ర రాము నాయక్...**



మాడ్గుల డిసెంబర్ 23 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కాల్రాం తండా నూతన గ్రామపంచాయతీ ఏర్పడగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ జబ్బర్ లాలును ఉప సర్పంచ్ కొర్ర బాలు నాయక్ ను రాయ్ సాఫ్ట్ గ్లోబల్ యూఎస్ఏ బెస్ట్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర రామ్ నాయక్ శాలువతో ఘనంగా సన్మానించిన తదుపరి గ్రామపంచాయతీ ఫర్నిచర్ కోసం 25 వేల రూపాయలను అందజేశారు.త్వరలోనే 4 లక్షల రూపాయల విలువగల మూడు హైమాస్ట్ లైట్లను అందించనున్నట్లు చెప్పారు.తదనంతరం నాగిళ్ళ గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన పాలకుర్ల సంతోష రాజ్ గౌడ్ ను రామ్ నాయక్ తో పాటు డాక్టర్ లక్ష్మణ్ నాయక్ లు శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ కొర్ర శంకర్ నాయక్,బంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లో పార్క్ ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.

–శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.





శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలో పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అనంతరం అధికారులతో పర్యటించి పార్క్‌లోని సమస్యలను స్వయంగా వాకర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పార్క్‌లోకి వాకింగ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తకుండా వాకింగ్ ట్రాక్‌ను సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సందర్శకుల కోసం పార్క్ చుట్టుపక్కల మొక్కలు, ఫుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ విక్రమ్ చంద్ర, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, బసవయ్య, కోదండరాం, సెక్రటరీ భాను, వైస్ ప్రెసిడెంట్ జయకృష్ణ, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు చంద్రశేఖర్, అజయ్, దుర్గాప్రసాద్, శేఖర్, రమణ కుమార్, భాస్కర్, మహిళా నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి, సుధారాణి, లక్ష్మి, జయ, యామిని, కవిత, వాణి, యూబీడీ సూపర్వైజర్ గోపాల్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువు గ్రామ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్యకు సన్మానం

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..**



మాడ్గుల డిసెంబర్ 23(నిజం చెపుతాం):మాడ్గుల మండలం:లోని- నల్లచెరువు గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డి మాలతి కృష్ణ రెడ్డి సహకారంతో గెలుపొందిన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య,,ఉప సర్పంచ్ లలిత మల్లయ్య,,వార్డు సభ్యులు సురేష్, పద్మ,,రాజు,రామాంజనేయులు,సువర్ణ అంజయ్య లు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిహా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వంటకాలతో మరో ప్రపంచ రికార్డ్ కు సిద్ధమైన కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా...






సోమాజిగూడ, డిసెంబర్ 23(నిజం చెప్తాం): బేగంపేటలోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదు 5 రికార్డులు సాధించిన సంస్థ ఇప్పుడు మరో రికార్డు పై దృష్టి పెట్టింది. పూర్వ కాలం మన తాతలు ముత్తాతలు తయారుచేసిన సంప్రదాయ వంటకాలను విద్యార్థులు తయారుచేసి ఔరా అనిపించారు. దేశంలోని ప్రసిద్ధి చెందిన ఆనాటి సంప్రదాయ వంటకాలను నేటి యువతరానికి పరిచయం చేసేందుకు ఈవెంట్ నిర్వహించింది. పరంపరగాట పాకకళ పేరుతో ఏర్పాటు చేసింది. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 104 వంటకాలను, 104 మంది విద్యార్థులు విద్యార్థులు తయారు చేశారు. దేశంలోని ఆనాడు ఏ విధంగా వంటకాలు తయారు చేశారు... నేటి తరానికి పరిచయం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎలాంటి గ్యాస్ స్టవ్ వినియోగించకుండా కేవలం కట్టెల పొయ్యి, పొట్టు పొయ్యి మట్టి పోయి ఇసుక సాల్టు ఇలా ఆనాడు మన పూర్వీకులు ఏ విధంగా తయారు చేశారో అదేవిధంగా వీటిని తయారు చేయడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఇలాంటి వంటకాలను ఎక్కడ ఏ దేశంలో నిర్వహించలేదని కలవరి అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. ఆనాడు మన పూర్వీకులు ఆయిల్ లేకుండానే వంటకాలు తయారు చేసే వారిని వాటిని నేటి తరం వారు రీసెర్చ్ చేసి తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన చెఫ్ మాస్టర్స్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన వంటకాలను తయారు చేసిన విధానాన్ని చూసి వాళ్ళు విద్యార్థులను ప్రసాదించారు.....

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందుఘనంగా క్రిస్మస్ వేడుకలు

హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు క్రిస్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణరావు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని అన్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుండే,అన్ని పండగల ప్రాముఖ్యతను తెలియచేయడానికి పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు శాంటా క్లాజ్,ఏంజెల్ వేషధారణలో అలరించారు.క్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక,క్రిస్మస్ ట్రీ,స్టార్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తదనంతరం ప్రత్యేక ప్రార్థనలు,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి,అందరికీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలోడీన్ ప్రేమ్ సాగర్,నాగ మల్లేశ్వరి,సంధ్య,ప్రియాంక,మమత,నందిని, శ్రీకళ,లక్ష్మీ,గోవర్ధన్ మమత,తేజస్వి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీ సానిటరీ వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్ కి వినతి పత్రం అందించడం జరిగింది

హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మునిసిపాలిటీ లోని సేనేటరీ డిపార్ట్మెంట్ చెందిన అశోక్ కి మన 5వ వార్డులోనీ మేఘన హాస్పిటల్ మరియు సాయిబాబా థియేటర్ వెనక బజారు లోని, ఇటీవల దోమల సంఖ్య అధికంగా పెరిగిపోవడం. నిల్వ నీరు, కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

దీని కారణంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు.

కాబట్టి దయచేసి మా ప్రాంతంలో వెంటనే

ఫాగింగ్ చేయించడం,

నిల్వ నీటిని తొలగించడం,

కాలువలు శుభ్రం చేయించడం

వంటి చర్యలు తీసుకొని దోమల నివారణకు సహకరించవలసిందిగా సెనేటరీ డిపార్ట్మెంట్ అశోక్ కీ వినతి పత్రం అందించడం జరిగింది. వారు తక్షణమే మా స్పందనకు స్పందించి పారిశుద్ధ్య కార్మికులకు సమాచారం ఇవ్వడం జరిగింది. వారికి మా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వల్లపుదాసు రమేష్, పాగాల నాగార్జున, వల్లపుదాసు సాయి, గోపి పాల్గొన్నారు



# యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది






హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు హుజూర్నగర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎంపిక కాబడిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది విద్యార్థుల కోసం రోబోటిక్స్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి పేద పిల్లల బంగారు భవిష్యత్తు కోసం సమాజ శ్రేయస్సుకోసం హరిత ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఈ సేవలు అందిస్తున్న హరిత ఫౌండేషన్ చైర్మన్ ఫణి రాజ్ కుమార్ గారిని,సభ్యులు కేశవరెడ్డి గారిని అభినందించడం జరిగింది.అనంతరం హరిత ఫౌండేషన్ వారు విద్యార్థులకు టీ షర్ట్స్, షూస్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతారాజు శ్రీనివాసు రామకృష్ణ, పూర్ణచందర్ రావు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవాలి




**- ఇంపాక్ట్ నారీసెల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత**

హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ గోపాలపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు మోటివేషన్ క్లాసులు కండక్ట్ చేయడం జరిగింది. నేటి భవిష్యత్తు అంతా కూడా విద్యార్థుల పైన ఆధారపడి ఉంటుంది కాబట్టి చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి, బాలికలకు సేఫ్ టచ్ అన్సేఫ్ టచ్ గురించి అవగాహన కల్పిస్తూ నేటి భావి భారత తరానికి ఉపయోగపడే విద్యార్థులుగా తయారవ్వాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ నారీసెల్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత, ట్రైనర్ భవాని, ఇంపాక్ట్ ట్రైనర్ కొత్త లక్ష్మణ్ విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు గుత్తికొండ కళింగారెడ్డి ఎస్.కె మాభాష పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం.

నేరేడుచర్ల, డిసెంబర్, 23/నిజం చెపుతాం న్యూస్: పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నేరేడుచర్లనందు పాఠశాల”యంగ్ఎర్త్ లీడర్స్ “‘ఎకో క్లబ్” విద్యార్థుల నేతృత్వంలో జాతీయ రైతు దినోత్సవం”సోమవారం నిర్వహించరు అనంతరం రైతులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీజీర్ స్టేట్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం సమన్వయకులు యానాల వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు దేశానికి అన్నం పెట్టేది రైతే అని “జై జవాన్ జై కిసాన్”అంటూ దేశానికి సైనికులు,రైతులప్రాధాన్యత,వారందించు సేవలను దేశనాయకులు కొనియాడారని ఇరువురి శ్రేయస్సుతో దేశభవిష్యత్తు ముడిపడి ఉందని రైతును గౌరవించుకోవడం రైతుకు కష్టం కలగకుండా చూసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని, నేటివిద్యార్థులు,యువత వ్యవసాయ కార్యకలాపాలపట్ల గౌరవభావం కలిగి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు అనంతరము పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఎకో క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు కార్యక్రమంలో మండలవిద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి ప్రధానోపాధ్యాయులు బట్టుమధు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఉత్తమ వాసవి క్లబ్ గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మి

నేరేడుచర్ల,డిసెంబర్ 23 /నిజం చెపుతాం న్యూస్: 2025 సంవత్సరంలో ఉత్తమ సేవలందించినందుకు వాసవి 104ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఉత్తమ గవర్నర్ గా ఎంపిక హైదరాబాదులో జరిగిన ఐకాన్ కార్యక్రమంలో అంతర్జాతీయ గవర్నర్ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, గవర్నర్రాచకొండవిజయలక్ష్మి 2025 సంవత్సరంలోజిల్లాలో ద్భుతమైనసేవాకార్యక్రమాలు,యాదగిరిగుట్టలోనిర్వహించినసిల్వర్.జూబ్లీఫంక్షన్కుకోచైర్మన్ అవార్డు , వాసవి కాశీ అన్నపూర్ణ కె సి జి ఎఫ్ అవార్డు డిస్ట్రిక్ట్ వి 104ఏ చరిత్రలోనే నిలిచిపోయే విధంగా దశావతారాలు అష్టలక్ష్ములు కాన్సెప్ట్ తో కనివిని ఎరుగని రీతిలో బ్యానర్ ప్రజెంటేషన్ 21 మంది వివిధ దేవతలు రూపంలోఅలంకరించుకొని నృత్యం చేస్తూ ఐకాన్ లో జిల్లా 104ఏ ను మొదటి స్థానంలో నిలిచి బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు ఒక లక్ష రూపాయలచెక్కునుఅందుకున్నారు, ఈ సందర్భంగా రాచకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ తాను ఈ అవార్డులు పొందడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఉత్తమ గవర్నర్ గా ఎంపికైన రాచకొండ విజయలక్ష్మిని స్థానిక పలువురు అభినందనలు తెలిపారు




# గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టలమందు నివారణ

– పెంచికల్ దిన్న పశువైద్య శాఖ ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల, డిసెంబర్ 23/నిజం చెపుతాం న్యూస్: తేదీ 23.12.2025 నాడు పశుసంవర్ధక శాఖ, నేరేడుచర్ల మండలం , పెంచికల్ దిన్నవారి ఆధ్వర్యంలో సోమవారం పశువైద్యాధికారి డా.నరేష్ పర్యవేక్షణలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమం పెంచికల్ దిన్న గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ [illegible]ర్సింగ్ చిన్నసోములు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 1109 గొర్రెలకు, 194 మేకలకు నట్టలనివారణ మందులను త్రాపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గొర్రెల, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ [illegible]ర్సింగ్ చిన్నసోములు కోరారు ఈ కార్యక్రమం లో రైతులు వల్లం శేట్ల లచ్చయ్య లింగయ్య, నాగరాజు,నరేష్పశు వైద్య సిబ్బంది : వైద్యాధికారి .నరేష్,హుస్సేన్ ,దుర్గ భవాని ,స్వప్న ,వంశీ కృష్ణ ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు.



నేరేడుచర్ల,డిసెంబర్ 23/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా మంగళవారం అన్నకూట మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ ఆధ్వర్యంలో తిరుప్పావై సేవలో భాగంగా ఆలయంలోని మూల విరాట్ కు పులిహోర రాశులు పోసి కన్నుల పండువగా అన్నకూట మహోత్సవాన్ని ఉపనిషత్తులు ఆనందవెల్లి, భృగువల్లి, శిక్షావల్లి, నారాయణ ఉపనిషత్తు, చతుర్వేద పారాయణం, తిరుప్పావై ఎనిమిదవ పాశురం పట్టించి వేదమంత్రాలతో నిర్వహించారు, గోవింద నామాలు శ్రీరామ జపాలతో ఆలయం మార్మోగింది, ఈ పూజా కార్యక్రమాలకు వేకువజామునుండే మహిళలు భక్తులు చేరుకున్నారు, ఆలయ మండపం మొత్తం భక్తులతో నిండిపోయి కోలాహాలంగా కనిపించింది, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆలయ కమిటీచైర్మన్ కొణతంసత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణరావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి,జెట్టి వెంకన్న, గొల్ల సుధాకర్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, కిషోర్, మా శెట్టి సైదయ్య, భువనగిరి అంజయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొణతం వెంకటరెడ్డి, కుంకు చిన్నయ్య, రమణ, రెడ్డి మల్ల వెంకటరమణారెడ్డి, నీల శ్రీనివాస్ , చిత్తనూరి సత్యనారాయణ,కందిబండ శ్రీనివాసరావు, కొప్పు లక్ష్మీనారాయణ, కత్తి సుధాకర్ రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, కొణతం చిన్న లచ్చిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, వీరమల్ల సత్యనారాయణ, తడకమల్ల పరమేశం, వీరవెల్లి కోటేశ్వరరావు, మా శెట్టి మోహన్ ,రేపాల జగన్, కొనతం నారాయణరెడ్డి, శంకర్, ముక్కపాటి శ్రీను, భరత్, పోతుగంటి సత్యనారాయణ, కాంపల్లి వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, మన్నెం గురవయ్య, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం సిగ్గుచేటు

గరిడేపల్లి డిసెంబర్ 23 (నిజం చెపుతాం) బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో కొట్లాడి అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి పెట్టడం జరిగిందని, దానిని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొలగించాలని అనుకోవడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి నిరసనగా మంగళవారం రోజు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మండల తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత, గతంలో ప్రభుత్వ పథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టడం జరిగిందని, అట్టి పేర్లన్నీ తొలగించి బిజెపి ప్రభుత్వం ఆనంద పడుతోందని, పథకాలకు పేర్లను తొలగించినంత మాత్రాన వారి స్థాయి పడిపోదని, ప్రజల మనసులలో వారు స్థిరస్థాయిగా నిలిచిపోతారని దానిని బిజెపి ప్రభుత్వం గ్రహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచంద్రరావు, తిరగ మల్ల కిరణ్, తాళ్ల తిరపయ్య, నబి, మస్తాన్, పీరిసాహెబ్, నర్సింరావు, గోవిందు, కట్ట అశోక్, కుందూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభం





నాగారం డిసెంబర్ 23.నిజం చెపుతాంఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభోత్సవం ఫణిగిరి గ్రామంలో మంగళవారం ఉత్సాహభరితంగా జరిగింది. సిఎస్ఐ డేకేట్ సెంటర్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. ఈ క్రీడోత్సవాలను ఫణిగిరి సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, సమైక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం తొలి మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రేక్షకులు ఆటగాళ్లకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొని క్రీడోత్సవానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ కాపరి జయరాజ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ భాను ప్రకాష్ యాదవ్, నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ జంపాల శోభా రాజు, శేఖర్ రెడ్డి, ముదిగొండ లాజరు, కుల పెద్దలు గోరంట్ల సామెల్, చిలుకూరి సామెల్, గోడిశాల అనిల్, సూర్యాపేట జిల్లా కబడ్డీ జాయింట్ సెక్రెటరీ చిలుకూరి మణికుమార్,ఈదుల కిరణ్ కుమార్, వార్డ్ మెంబర్స్ యాట సంతోష, భాష మల్ల బాబురావు, అధ్యక్షులు సురేష్, ప్రదీప్, ప్రకాష్, సందీప్, యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు

# సమగ్ర వ్యవసాయ విధానం పాటించినట్లయితే అధిక లాభాలు పొందవచ్చు




**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

గరిడేపల్లి డిసెంబర్ 23 (నిజం చెపుతాం) కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో మంగళవారం నాడు రైతుల దినోత్సవం మరియు కిసాన్ మేళా ఏర్పాటు చేసినట్టు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాల్గొన్న శాస్త్రవేత్తలు వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించి వివిధ కంపెనీలు, విద్యార్థులు ఏర్పాటు చేసినవి తిలకించారు. తదుపరి తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ రైతులు అందరూ కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ వాణిజ్య పంటలు వేసుకునట్లైతే అధిక ఆదాయం పొందాడని ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులు నూతన పరిజ్ఞానంతో కూడిన సాంకేతికతను ఉపయోగించుకొని వ్యవసాయం చేయాలన్నారు. ప్రస్తుతం ఆధునీకరణలో భాగంగా నూతన వంగడాలు, యంత్రాలు, విత్తనాలు, వివిధ వ్యవసాయ ఉత్పత్తులను రైతులు ఉపయోగించే అధిగ దిగుబడులను పొందాలని సూచించారు. రైతులకు కేవలం ఒకే పంట పైన ఆధారపడకుండా ఉద్యాన పంటలైనటువంటి కూరగాయలు పండ్లతోటలు ఆయిల్ వంటివి కూడా సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధి డా౹౹ షేక్ ఎన్ మీరా డైరెక్టర్ అటారి జోన్ 10 వారు పాల్గొని రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అవలంబించుకొని, సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటిస్తూ ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే హానికరమైన పురుగు మందులను తక్కువగా పిచికారి చేసినట్లైతే పర్యావరణంలోని మిత్ర పురుగులను కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డి నరేశ్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జి మాట్లాడుతూ కేవీకే లో రైతుల కోసం చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ప్రత్తిలో వచ్చిన నూతన విధనమైన అధిక సాంద్రత పద్దతి గురించి తెలిపారు అలాగే ప్రత్తిలో అధిక సాంద్రత పద్దతి, తద్వారా రైతులకు కలిగే ఉపయోగాల గురించి తెలిపారు. తదుపరి కేవీకే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి విచ్చేసిన రైతులకు తెలిపారు. తదుపరి అధిక సాంద్రత పద్ధతి ద్వారా ప్రత్తి సాగు చేసిన రైతులు వారి యొక్క అనుభవాలను తెలిపారు. తదుపరి అతిధులు మరియు కెవికె శాస్త్రవేత్తలు అందరూ పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి, నాగయ్యా, జిల్లా ఉద్యాన అధికారి, డా౹౹ ఏ ఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, అటారి హైదరాబాద్, డా౹౹ సాహు సైంటిస్ట్, అటారి హైదరాబాద్, డా మురుగప్ప, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, టీ ఎన్ ఏ యూ కోయంబత్తూరు, కేవీకే శాస్త్రవేత్తలు, వివిధ కంపెనీల అధికారులు, రైతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నట్టల నివారణ కార్యక్రమమును ప్రారంభించిన ఎమ్మెల్యే



నేరడిగొండ డిసెంబర్ 23(నిజం న్యూస్ ప్రతినిధి ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మేకలు మరియు గొర్రెలలో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమానికి నేరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో పశుసంవర్ధక శాఖ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఈరోజు నుండి జనవరి 2వ తేదీ వరకు నేరడిగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో సీత శిబిరాలు జరుగుతాయి కాబట్టి మేకలు గొర్రెలు ఉన్నవారు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనివాస కళ్యాణం ఉత్సవం - దేవరకోట దేవస్థానం, నిర్మల్




డిసెంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్, డిసెంబర్ 23 శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం (దేవరకోట), నిర్మల్ లో ఘనంగా శ్రీనివాస కళ్యాణం ఉత్సవం జరుగనుంది.

- ఉత్సవ వివరాలు:
  - తేదీ: 23-12-2025, మంగళవారం
  - సమయం: సాయంత్రం 05:30 నిమిషాలు
  - కార్యక్రమం: శ్రీనివాస కళ్యాణం (శ్రవణ నక్షత్రం సందర్భంగా)
- ఆతిథ్యం:
  - ఆమెడ శ్రీనివాస్ (చైర్మన్) మరియు కమిటీ సభ్యులు ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
  - కోటగిరి శ్రీధర్, దేవేందర్ గౌడ్, సుంకరి భవేష్, ముదారపు గంగాధర్, నాంపల్లి రాజేందర్, జాదవ్ అనిత కమిటీ సభ్యులుగా ఉన్నారు.
- కార్యక్రమ అనంతరం
  - కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం మరియు అల్పాహారం అందజేయబడును.
- ఆహ్వానం:
  - భక్తులందరూ అధిక సంఖ్యలో శ్రీనివాస కళ్యాణానికి రావాలని ఆహ్వానం.

# సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్

**- మా గిరిజన గూడలను పంచాయతీలుగా చేసిన కేసీఆర్ తోనే ఉంటాం**

**- కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



ఇచ్చోడ డిసెంబర్ 23(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల కేంద్ర మాజీ సర్పంచ్ లింబాజి మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో సొంత గూడు బీఆర్ఎస్ పార్టీలో చేరుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ మడావి లింబాజి నెరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసానికి 100 మందితో చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మడావి లింబాజి మాట్లాడుతూ.. అవినీతికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, గిరిజన గూడలను పంచాయతీలుగా చేసిన కేసీఆర్ వెంటే ఉంటామని, ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పోరాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అడుగుజాడల్లో నడవడానికే పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పెట్టె ప్రలోభాలకు బీఆర్ఎస్ కార్యకర్తలు మోసపోవద్దని, కేసీఆర్ తిరిగి వచ్చారని, మంచి రోజులు రబోతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మాజీ ఎంపీపీ సంతోష్, నాయకులు కెమ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గంగయ్య, నితిన్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంధన్ పల్లి పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న అటవీశాఖ అధికారులు!!



జన్నారం,డిసెంబర్ 23,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఇంధన్ పల్లి అటవీ పరిధిలో గల ఇసుకను ఈ రోజు అనగా 23.12.2025 రోజు మద్యాహ్నం ఎఫ్డీవో జన్నారం కు అందిన సమాచారం మేరకు ఇంధన్ పల్లి సెక్షన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఇంధన్ పల్లి ఎఫ్ఆర్వో తెలిపారు.అటవీ ప్రాంతంలోని ఎకో సెన్సిటివ్ జోన్ లో ఇసుక రవాణా చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా కలప అక్రమ రవాణా చేసేవారి పైన,వన్యప్రాణుల ను వేటాడే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలప,ఇసుక అక్రమ రవాణా చేసే వారి గురించి సమాచారం అందించాలని,అదేవిధంగా వన్యప్రాణుల వేటగాళ్ల సమాచారం కూడా ఇవ్వాలి అని తెలిపారు.పట్టుకున్న వారిలో ఎఫ్బీఓలు శ్రీనివాస్,తన్వీర్ పాషా మరియు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జామిడి నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం

**- బర్కుంట సుభాష్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు**



ఇచ్చోడ డిసెంబర్ 23,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా తాంసీ మండల కేంద్రంలోని జామిడి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఈరగొల్ల అశోక్ ను మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట సుభాష్ మాదిగ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ జామిడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న గట్టి సంకల్పంతో మీ ముందుకు వచ్చానని, ఆశతో కాకుండా ఆశయంతో మన గ్రామ అభివృద్ధికై అనునిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చేస్తానని గ్రామ అభివృద్ధికి శ్రమిస్తానని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఈరగొల్ల అజయ్, అశోక్, హరిప్రసాద్ , బర్కుంటకు కవిత, అవనిక, సౌందర్య,చంద్రలేఖ, అన్నపూర , కిష్టన్న, లక్ష్మి, సువర , ఉషమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం!!



జన్నారం,డిసెంబర్ 23,(నిజం చెపుతాం న్యూస్)కడెం మండలంలోని మద్దిపడగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా పంజాల శకుంతల-రామా గౌడ్ నూతన భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నేను ఎంతో రుణపడి ఉన్నానని నన్ను 200 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధిలో ముందుండి గ్రామంలోని వివిధ సమస్యలను పరిష్కరిస్తా అని ఈ సందర్భంగా వారు చెప్పారు.మొదటిగా డ్రైనేజీ లను పూడిక తీయించి సిసి రోడ్లు,సెంట్రల్ లైటింగ్,వీధి దీపాలు ఏర్పాటు చేయడం గ్రామ సమస్యలను గ్రామంలో అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని ఆమె కోరారు.అనంతరం ఉప సర్పంచ్ దాసరి రమణ మాట్లాడుతూ సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరం కలిసి మద్దిపడిగ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్ళడానికి కృషి చేస్తున్నామని మద్దిపడగా గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం అని వారు అన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి నెరవేరుస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువతీ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**- బోథ్ నియోజకవర్గంలో గులాబీ జోష్**

**- రానున్న ఎన్నికల గెలుపే లక్ష్యంగా అడుగులు**



నేరడిగొండ అక్టోబర్ 23(నిజం న్యూస్, ప్రతినిధి ):నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోండ్ల సంతోష్ తో పాటు 26 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేస్తున్న సేవను ఆహ్వానించి వారి అడుగుజాడల్లో కుమారి గ్రామ అభివృద్ధిలో భాగమవుతారని అన్నారు.
అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతు
కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించేది బీఆర్ఎస్ పార్టీనే అని, అందరూ పార్టీ బలోపేతం కోసం కష్టపడితే పార్టీ పేరే అధికారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి వీడీసీ చైర్మన్. బిక్కు గంగాధర్, తిరుపతి,కమలాకర్ రెడ్డి, మాజీ వీడీసీ చైర్మన్ శ్రీనివాస్, కైరంకొండ. ఉదయ్,డి. పరమేశ్వర్ గౌడ్, పెద్దుల్, జె. అబిలాష్, అన్వేష్, కే. సంతోష్, ఇ.అన్వేష్,మరియు గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

# అన్నదమ్ములను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 23 (నిజం చెపుతాం ప్రతినిధి) గుడిహత్నూర్ మండలం లోని ముత్నూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన, అన్న జాదవ్ బీంరావ్ ను, మరియు ముత్నూర్ తాండ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తమ్ముడు రాంజీ ని స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆయన నివాసం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్కంపూర్ గ్రామ నూతన సర్పంచ్

**- కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్**

నేరడిగొండ డిసెంబర్ 23( నిజం న్యూస్, ప్రతినిధి ):నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో లక్కంపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా గెలుపొందిన షెడ్మకి సుజాత గంగాధర్, ఉప సర్పంచ్ పూజ రాగే, వార్డు సభ్యులు దత్తు, ప్రవీణ్, కాత్లె రుద్రాక్ష మాల గారు ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా చేరిన సర్పంచ్ మాట్లాడుతూ అధికార పార్టీతో అభివృద్ధి సాధ్యం అవుతుందని గ్రామ ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని తెలిపారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ లక్కంపూర్ గ్రామ పంచాయతీని మరింతగా అభివృద్ధి చేసుకుందామని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రోల్ మండ నూతన సర్పంచ్



తొడసం శంకర్, లక్కంపూర్ పటేల్ ఆత్రం సుంగూ, చించోలి పటేల్ దుర్వే లలురాం, సర్మెడి గంగారాం, భీం రావు కుడ్మేత,మా దేవరావు, కొడప ఆనంద్ రావు,ఆత్రం మారుతి,మాడవి సుంగు,ఆత్రం మనోహర్ తదితరులు ఉన్నారు.

# తోషం గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 23(,నిజం న్యూస్, ప్రతినిధి ):గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సెడ్మాకి పద్మ ని మరియు ఉప సర్పంచ్ షేక్ అలీమ్ గార్లని ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు.ఆయన వెంట స్థానిక గ్రామస్తులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు. ఉన్నారు.



# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎఫ్ఓ

డిసెంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో...జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు వచ్చిన డిఎఫ్ఓ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ఇరువురు సమావేశమై, జిల్లా అటవీ శాఖకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు.



# బీజేపీ కంచుకోటను బద్దలు కొట్టిన కాంగ్రెస్

**- నర్సాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా - ఆడే గజేందర్**

ఇచ్చోడ డిసెంబర్ 23(నిజం చెపుతాం)బీ అదిలాబాద్ జిల్లాలో మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జుగ్నాక్ శ్రీదేవి యాదవ్ సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన జుగ్నాక్ శ్రీదేవి యాదవ్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సర్పంచే శ్రీదేవి యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ బీజేపీ కంచుకోటను బద్దలు కొట్టిందని, కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నర్సాపూర్ ప్రజలకు



ప్రత్యేక ధన్యవాదాలు, నర్సాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరకొండ మధుకర్,కేంద్రే బాపు,సిడం నాగోరావు, సిడం గంగారాం,తరసింగ్ తదితరులు ఉన్నారు.

# ఆడేగామ(కే) సర్పంచ్‌గా అనసూయ పోతా రెడ్డి ప్రమాణ స్వీకారం

**- ఉప సర్పంచ్ బద్దం రామ్ చందర్ రెడ్డి**

ఇచ్చోడ డిసెంబర్ 23(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని అడేగామ(కే) నూతన సర్పంచుగా రేసు అనసూయ పోతా రెడ్డి, ఉప సర్పంచ్ గా బద్దం రామ్ చందర్ రెడ్డి అదేవిధంగా వార్డు సభ్యులతో స్పెషల్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం సర్పంచ్ రేసు అనసూయ పోతా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చేస్తామని అన్నారు.అలాగే గ్రామ అభివృద్ధికి శ్రమిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెకరెటి చక్రవర్తి, బర్కుంట ఎర్రయ్య,నడు కుంట ఆశన్న, సాయన్న, బర్కుంట లక్ష్మన్న, ధర్మన్న, నరేష్, తుమ్మల వెంకటరెడ్డి, కళ్లెం మహేందర్ రెడ్డి, తార సింగ్, సంధ్యారాణి, బర్కుంట సుజాత, గంగాధర్, ఠాకూర్ అనసూయ, సంతోష్ రెడ్డి, జంగు, నల్ల గంగన్న, నరసయ్య, నరేందర్ ,దినాకర్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.





# బేటి బచావో బేటి పడావో బాల్యవివాహాలను అరికట్టాలి

ఇచ్చోడ డిసెంబర్ 23,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బాచ్చావో బేటి పడావో లో భాగంగా మంగళవారం బాల్య వివాహాలను నిరోధించడానికి 100 రోజుల ప్రచారంలో భాగంగా సిరికొండ మండలం కేజీబీవీ స్కూల్ అదేవిధంగా జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ అలాగే మహిళా సమాఖ్య సిరికొండ బాలికలకు మహిళలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . జెండర్ స్పెషలిస్ట్ కోటేశ్వర్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల మానసిక శారీరక సమస్యలు వస్తాయని వివరించారు. ఆర్థిక అక్షరాస్యత నిపుణులు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దీనివల్ల విద్య అక్షరాస్యత అభివృద్ధి అనేది ఆటంకం కలుగుతుంది అనిబాల్య వివాహల వల్ల రక్తహీనత బాల్యవివాహాలు జరిగితే తదుపరి పరిణామాల గురించి బాల్య వివాహాల చట్టం, పోక్సో చట్టం గృహహింస చట్టం గురించి




మరియు సఖి కేంద్రం అందించే ఐదు రకాల సేవలు, హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098,100, వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఏపీఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల డిమాండ్: నిరసన దీక్ష

డిసెంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇళ్ల స్థలాల కేటాయింపు కోరుతూ జర్నలిస్టులు ఆర్డిఓ ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేపట్టారు. “మా కలం మా గళం మా కోసం” నినాదంతో జర్నలిస్టులు ఐక్యంగా పాల్గొన్నారు.ప్రజల సమస్యలు వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులకు ఇప్పటికీ స్వంత నివాస స్థలాలు లేకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పేదలు, వివిధ వర్గాలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నప్పటికీ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టులను విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.




# నీతి అయోగ్ అధికారి పాఠశాల సందర్శన





డిసెంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జిల్లాలోని ఎస్పిరేషనల్ బ్లాక్ అయిన పెంబి మండలంలోని నాగపూర్ ప్రాథమిక పాఠశాల ఎంబి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని నీతి అయోగ్ ప్రత్యేక అధికారి శిల్పారావు నిర్మల్ జిల్లాలో పెంబి మండలంలోని నాగపూర్ ప్రాథమిక పాఠశాల పెంబి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు విద్యా ప్రగతిని పరిశీలించారు విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న పెంబి మండల అధికారులు అనధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ గౌరవానికి వనపర్తి పోలీసు వందనం





**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**- కలెక్టర్ కార్యాలయంలో పుష్పగుచ్ఛాలేతో ఘనంగా స్వాగతం పలికిన అధికార యంత్రాంగం**

**- నార్కోటిక్ డ్రగ్స్, షీ టీమ్స్, భరోస, స్టాల్స్‌ను పరిశీలించిన గవర్నర్**

– మహిళల భద్రత, యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచే చర్యలను వివరించిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిషు దేవ్ వర్మ వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘ రెడ్డి, జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తదితర అధికారులు గవర్నర్ కి పుష్పగుచ్ఛాలేతో ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నార్కోటిక్ డ్రగ్స్, షీ టీమ్స్, భరోసా అవగాహన స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల లక్ష్యాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, మహిళల భద్రత, యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచే చర్యలను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్., గవర్నర్ గారికి వివరించారు.ప్రజల రక్షణలో పోలీసు శాఖ కీలక పాత్రను గవర్నర్ అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని ప్రశంసించారు.




# జిల్లా ఔషధ నియంత్రణ అధికారి తనిఖీలు

**- నిబంధనలు పాటించని మెడికల్స్ పై చర్యలు తప్పవు డి ఐ శ్రీలత**

నేరడిగొండ డిసెంబర్, 23(నిజం న్యూస్, ప్రతినిధి )ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో గల లక్ష్మి మెడికల్ లో ఈరోజు అదిలాబాద్ ఔషధ నియంత్రణ అధికారి శ్రీలత మేడం మెడికల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ సర్టిఫికెట్లను మెడికల్ బిల్లులను హెచ్ వన్ డ్రగ్ బిల్లును క్షుణ ంగా పరిశీలించారు. ప్రతి మెడిసిన్ కూడా బిల్లుతో ఉండాలి అని సూచించారు. ఎక్స్పైర్ అయిన మందులను మెడికల్ షాపులో ఉంచరాదని సూచించారు. ఫార్మసిస్ట్ ఎప్పుడూ కూడా మెడికల్ లోనే ఉండాలని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మ రాదని ట్రామోడల్ టాబ్లెట్స్ గర్భ నిర్వహణ మాత్రలు అమ్మడానికి వీలు



లేదని ఒకవేళ అమ్మినచో చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. అనంతరం మెడికల్ షాప్ లో గల ఆంటీబయాటిక్స్ మొదలగు మందులను టెస్టుకు పంపిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించని మెడికల్ షాపులను సీజ్ చేస్తామని త్వరలోనే జిల్లా వ్యాప్తంగా మండలాలు గ్రామాల్లో గల మెడికల్ షాపుల్లో కూడా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు.

# అట్టడుగు వర్గాలకు నాణ్యమైన విద్య,వైద్యం అందించాలి..








**- తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- జిల్లా ఎస్పీ డి.సునీత**
**- ఎంపీ మల్లు రవి, తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)

మంగళవారం వనపర్తి జిల్లా సమీకృతహకార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వనపర్తి జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ గవర్నర్ ష్ణుజి దేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సాదర స్వాగతం పలికారు. కలెక్టరేట్ ఆవరణలో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్, ఆ వెంటనే వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్, విద్యార్థుల యొక్క సాంస్క ృతిక న ృత్య ప్రదర్శనలను తిలకించారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, గవర్నర్‌స్పెషల్ సెక్రటరీ భవాని శంకర్, ఎస్.పి.డి. సునీత లు కార్యక్రమంలో పాల్గొన్నారు.సమావేశంలోహా గవర్నర్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందేలా క ృషి చేయాలని సూచించారు. బలమైన సమాజాన్ని నిర్మించినప్పుడే బలమైన దేశం తయారవుతుందని పేర్కొన్నారు. సమాజ అభివ ృద్ధిలో కవులు, కళాకారులు, రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే సమాజం పూర్తిస్థాయిలో అభివ ృద్ధికి నోచుకుంటుందని తెలిపారు.క్షయరహిత సమాజాన్ని నిర్మించాలన్నా, బాల్యవివాహాలను నిర్మూలించాలన్నా కవులు, కళాకారులు, రచయితల గళం ఎంతో కీలకమన్నారు. వీరంతా సమాజంలో భాగస్వాములై తమ గళాన్ని వినిపించాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రత్యక్షంగా పరస్పర మానవ సంబంధాలతోనే సమాజంలో సాధికారత సాధ్యమవుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో క్షయ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జిల్లా యంత్రాంగం చేస్తున్న క ృషి అభినందనీయమన్నారు. అదేవిధంగా జిల్లాలో ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ ఉండాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం హెల్త్ యాప్ ని స ృష్టించడం చాలా అదుతేమని గవర్నర్ కొనియాడారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రొఫైల్ తో పాటు, జిల్లాలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, మహిళా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల గురించి గవర్నర్ కు వివరించారు. క్షయ రహిత జిల్లా గా తీర్చిదిదేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ, మిషన్ మధుమేహ ద ృష్టి కార్యక్రమాలను వాటి లక్ష్యాలను వివరించారు. పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో వంట కోసం చేపట్టిన గ్యాస్ సిలిండర్ కనెక్షన్స్ కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. వనపర్తి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా గవర్నర్ ష్ణు దేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం చిత్రపటం, మెమెంటో తో సత్కరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో గవర్నర్ మొక్కను నాటారు. అనంతరం గవర్నర్ తో జిల్లా అధికారులు, ప్రముఖులు ఫోటో దిగారు.జిల్లాకు చెందిన విద్య, వైద్యం, క్రీడలు, రచనలు, సామాజిక సేవ వివిధ రంగాలలో 12 మంది ప్రముఖులు తమ తమ రంగాల్లో నిర్వహించిన సేవలను సమావేశంలో వివరించారు. జిల్లాకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు ఏ. దినకర్ బాబు విశ్రాంత ఐఏఎస్, పద్య కవి ఆకుల శివరాజ లింగం, పద్య కవి సందాపురం బిచ్చయ్య, కూచిపూడి న ృత్యకారిణి వంగిపురం నీరజాదేవి, విశ్వ మానవతా సంస్థ శ్రీనివాస అల్లూరి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పెరవల్లి గాయత్రి, శిల్పి భైరోజు చంద్రశేఖర్, సెపక్తక్రా అంతర్జాతీయ క్రీడాకారిని రాళ్ల నవత, బాక్సింగ్ క్రీడాకారుడు నున్సావత్ వెంకటేష్, పోచ రవీందర్ రెడ్డి, చిత్రకారుడు గడ్డం శివకుమార్, జానపద కళాకారుడు రాజారాం ప్రకాష్ తమ పరిచయాన్ని ఇచ్చారు.కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడను ప్రారంభించిన ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)

వనపర్తి పట్టణం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను విషయంలో మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు వ్యక్తి యొక్క దేహదారుధ్యానికి మానసికోల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని వయసుతో నిమిత్తం లేకుండా శారీరక శ్రమకు తగిన క్రీడలను ఆడుకోవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వింగ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలు వారం రోజులపాటు కొనసాగుతాయని ఇందులో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయని, మొదటి బహుమతిగా 60 వేల రూపాయలు 2వ బహుమతిగా 30 వేల రూపాయలను బహూకరించుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ బి క ృష , నాయకులు శ్రీహరి రాజు, మధుసూదన్ గౌడ్ నిర్వాహకులు రాఘవేందర్ యాదవ్, ప ృథ్వి నాథ్ రెడ్డి, హరికుమార్ , టస్కుర్ ,కార్తీక్ ,యశ్వంత్ తో పాటు పలువు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 జనవరిలో బ్యాంక్ హాలిడేస్ వివరాలు ఇవిగో

**- జనవరి 2026లో మొత్తం 15 బ్యాంకు సెలవులు**
**- రాష్ట్రాల వారీగా స్థానిక పండుగల ఆధారంగా మారతాయని వెల్లడి**
**- ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు యథాతథం**

జనవరి 2026 నెలలో బ్యాంకులకు మొత్తం 15 రోజులు సెలవులు ఉన్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రకటించింది. ఇందులో జాతీయ, రాష్ట్ర పండుగలు, అలాగే వారాంతాలైన ఆదివారాలు, రెండో మరియు నాలుగో శనివారాలు ఉన్నాయి. అయితే ఈ సెలవులు అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా వర్తించవని, రాష్ట్రాల వారీగా స్థానిక పండుగల ఆధారంగా మారుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే, బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివున్నా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ, నెఫ్ట్, ఐఎంపీఎస్, మొబైల్ బ్యాంకింగ్ ఎప్పటిలాగే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

జనవరి 2026లో ముఖ్యమైన బ్యాంక్ సెలవులు
జనవరి 1: న్యూ ఇయర్ డే / గాన్-న్గై (కొన్ని రాష్ట్రాలు)
జనవరి 2: న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ / మన్నం జయంతి
జనవరి 12: స్వామి వివేకానంద జయంతి
జనవరి 14: మకర సంక్రాంతి / మాఘ్ బిహు
జనవరి 15: ఉత్తరాయణ పుణ్యకాలం/పొంగల్/ మాఘే సంక్రాంతి
జనవరి 16: తిరువళ్లువర్ డే (ప్రధానంగా తమిళనాడు)
జనవరి 17: ఉజవర్ తిరునాళ్
జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి / సరస్వతీ పూజ / బసంత పంచమి
జనవరి 26: రిపబ్లిక్ డే (జాతీయ సెలవు - అన్ని రాష్ట్రాలు)

వీకెండ్స్ (బ్యాంక్ సెలవులు)
జనవరి 4: ఆదివారం
జనవరి 10: రెండో శనివారం
జనవరి 11: ఆదివారం
జనవరి 18: ఆదివారం




జనవరి 24: నాలుగో శనివారం
జనవరి 25: ఆదివారం

మీ రాష్ట్రం లేదా నగరానికి సంబంధించిన కచ్చితమైన బ్యాంక్ సెలవుల జాబితా కోసం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ లేదా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు. బ్యాంక్ సెలవులను ద ృష్టిలో పెట్టుకుని చెక్ క్లియరెన్స్, లోన్ పేమెంట్స్ వంటి ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పేదరికం పెరుగుతుంటే తగ్గుతున్నట్టు చూపించడం ఎలా ?

2025లో ప్రపంచబ్యాంక్ ప్రపంచంలో నిరుపేదల సంఖ్య, అంటే బొత్తిగా ఏమీ లేనివారి సంఖ్య చాలా వేగంగా తగ్గిపోతున్నదంటూ ప్రకటించింది. ఈ తగ్గుదల ప్రత్యేకించి ఆసియా ఖండంలో ఎక్కువగా జరిగినట్టు తెలిపింది. దీనిని ఆధారం చేసుకుని ఇప్పటికే చాలా ప్రచారం జరిగింది. ప్రపంచబ్యాంక్ ప్రకటించినదే నిజం అయితే అది చాలా ఆనందాన్ని కలిగించే విషయమే. కాని ఆ ప్రకటన వాస్తవం కాదు. ఈ బూటకపు ప్రకటన ప్రపంచబ్యాంక్, ప్రభుత్వాలు గత కొన్ని దశాబ్దాలుగా ఆచరిస్తున్న గణాంకాల తారుమారు నుంచి పుట్టుకొచ్చింది. ఈ తప్పుడు పద్ధతి మీద ఎన్ని విమర్శలు వచ్చినా వాళ్ళకి ఖాతరు లేదు. గత 50 సంవత్సరాలుగా పేదలు చేసే ఖర్చు స్థాయిని తక్కువ చేసి చూపిస్తున్నారు. అంటే, ఆ కనీస స్థాయి ఖర్చు కన్నా ఎక్కువ ఖర్చు చేస్తున్న వారంతా పేదరికంలో లేనట్టే లెక్క. అందుచేత ఆ స్థాయిని ఎంత తక్కువగా చూపితే పేదరికం అంత తక్కువగా ఉన్నట్టు చెప్పుకోవచ్చు. ఈ కనీస స్థాయిని కూడా క్రమంగా తగ్గిస్తూ వచ్చారు. ఇప్పుడు అది ఎక్కడిదాకా వచ్చిందంటే మనిషన్నవాడెవడూ అంత తక్కువ ఖర్చుతో బతకడం అసాధ్యం.ఇండియాలో నిరుపేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. ఈ సొమ్ముతో గ్రామాల్లో 2.9 లీటర్ల నీరు మాత్రమే వస్తుంది. అదే పట్టణాల్లో 3.5 లీటర్ల నీరు మాత్రం కొనగలుగుతారు. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర యించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర యిస్తే అది ప్రభుత్వం నిర యించినదానికి మూడు రెట్లైనా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు."సామర్థ్యాన్ని పెంపొందించే శిక్షణ" పేరుతో మూడవ ప్రపంచ దేశాలలోని ఆర్థికవేత్తలకు పేదరికపు అంచనాల మీద శిక్షణ నివ్వడానికి ప్రపంచబ్యాంక్ తన సలహాదారులను పంపుతోంది. వీళ్ల సలహా మేరకు చైనాలో పేదరికపు స్థాయిని నిర యించారు. అక్కడ 1978 నాటి ధరల ప్రకారం ఏడాదికి 100 యువాన్లు వస్తే పేదరికంలో లేనట్టే లెక్క. దానిని 1997 ధరల స్థాయికి సవరించి, ఆహారేతర ఖర్చులను కూడా కలిపి రోజుకు తలసరి ఆదాయం 8.8 యువాన్లుగా తేల్చారు. ఆ సొమ్ముతో కేవలం 2.1 లీటర్ల మంచి నీరు మాత్రమే వస్తుంది. 2019 నాటికి ఈ ప్రాతిపదికన చైనాలో అసలు నిరుపేదలే లేకుండా పోయారు. దీనిని ఒక విజయంగా ప్రపంచబ్యాంక్ ప్రచారం చేసింది. ఆ తర్వాత 2020లో కనీస స్థాయిని 11 యువాన్లకు పెంచారు. విశ్లేషకుల అంచనాల ప్రకారం ఇప్పటికీ చైనాలో కనీస స్థాయిలో జీవించాలంటే నెలకు తలసరి ఆదాయం కనీసం 1000 యువాన్లు ఉండాలి. అధికారిక పేదరికపు స్థాయి కన్నా ఇది మూడు రెట్లు ఎక్కువ. ఈ మాత్రం ఖర్చు చేయలేని స్థితిలో ఉన్నవారు నేటికీ చైనా జనాభాలో ఐదో వంతు ఉన్నారు. అందుచేత అక్కడ నిరుపేదలు సున్నా శాతం అని, ఇండియాలో 5 శాతం అని చెప్పుకోవడం ఒట్టిమాటే.అయితే, ఇటీవల చైనాలో శిక్షణ పొందిన పలువురు కార్యకర్తలను వేలాదిమందిని గ్రామీణ ప్రాంతాలకు పంపి అక్కడి ప్రజలు వాస్తవంగా గడుపుతున్న జీవనాన్ని పరిశీలించి నిరుపేదలుగా ఉన్నవారిని స్థానిక సంఘాల సహాయంతో గుర్తించి వారికి భారీ మొత్తాలను సహాయంగా అందించి వాళ్ళు పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టింది. ఒకమేరకు అదే విధమైన పద్ధతిలో ఇక్కడ కేరళలో ప్రభుత్వం వలంటీర్ల, స్వఛ్ఛంద సంస్థల నెట్‌వర్క్ సహాయంతో దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో జయప్రదం అయింది.ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది!ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని ఎందుకింత హీనమైన స్థాయికి దిగజార్చుతున్నారు? ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా ఎందుకిలా చేస్తున్నారు? చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఈ పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని పౌష్టికాహార లభ్యత అన్న అంశంతో విడగొట్టి లెక్కించడం మొదలుపెట్టాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోంది. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో, కనీస స్థాయి పౌష్టికాహార లభ్యత అన్న ప్రమాణాన్ని పాటిస్తూ నిర్ధారించడం జరిగింది. ఇక ఆ తర్వాత లెక్కించిన ప్రతీసారీ, మొదటి లెక్క ప్రకారం నిర్ధారించిన దానిని ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. ఈ ధరల సూచీని లెక్కించే విధానం ఏమిటి? కొన్ని కనీస అవసరాలైన వస్తువులను, సేవలను కలిపి వాటిలో ఏది ఎంత అవసరమో నిర్ధారిస్తారు. ఆ ప్రకారం ఆ వస్తువులను, సేవలను పొందడానికి ఎంత ఖర్చు అవుతుందో నిర యిస్తారు. ఇది ప్రారంభ సంవత్సరంలో మాత్రమే. దానిని బేస్ ఇయర్ ( ప్రాతిపదిక సంవత్సరం) అంటారు. ఇక ఆ తర్వాత లెక్కించిన ప్రతీసారీ వాటి వాస్తవ ధరలలో వచ్చిన మార్పులను పట్టించుకోరు. మొత్తం మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను బట్టి సవరిస్తూంటారు.ఇండియాలో ఈ బేస్ ఇయర్ 1973. చైనాలో అది 1978. 1973లో ఇండియాలో కనీస స్థాయి లెక్క వేసినప్పుడు గనుక అప్పటి ప్రభుత్వం "మేము 1921 నాటి ధరలను తీసుకుని వాటిని ఆ తర్వాత పెరిగిన రేటు ప్రకారం సవరిస్తాం" అనిగాని ప్రకటించి వుంటే ఎంత హాస్యాస్పదంగా ఉండేది? అప్పుడు ప్రభుత్వం అలా చేయలేదు. ఆనాటి వాస్తవ ధరలనే లెక్కలోకి తీసుకుంది. కాని ఇప్పుడు ప్రభుత్వంగాని, ప్రపంచ బ్యాంక్ గాని 52 సంవత్సరాల క్రితపు ధరల ప్రాతిపదిక మీదనే లెక్కిస్తామంటున్నాయి! ఈ దేశంలో చదువుకున్న పబ్లిక్ ఎవరికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్థరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.1973 నాటికి గ్రామీణ భారతంలో రోజుకు 2200 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని కనీసం తీసుకోగలగాలంటే ఒక వ్యక్తికి నెలకు రూ.49 ఆదాయం అవసరం అని నిర్ధారించారు. ఆ మేరకు ఆదాయం పొందలేకపోతున్నవారు ఆనాటికి 56.4 శాతం జనాభా ఉన్నారు. ఇది దాదాపు వాస్తవ పరిస్థితిని సూచించింది. అదే పౌష్టికాహార ప్రమాణాలను అనుసరించి 2011-12లో లెక్కించినప్పుడు నెలకు ఒక వ్యక్తికి గ్రామీణ ప్రాంతంలో కనీసం రూ.1320 ఖర్చు అవుతుందని తేలింది. ఆ ప్రకారం ఆదాయం పొందలేకపోతున్నవారు 66.8 శాతం అని లెక్క వస్తోంది. అంటే నిరుపేదలు 56.4 నుండి 66.8 శాతానికి గణనీయంగా పెరిగారని కనిపిస్తోంది. కాని ప్రభుత్వం ఆ విధంగా పౌష్టికాహార లభ్యత అన్న ప్రమాణాన్ని పరిగణించకుండా కేవలం 1973 నాటి ధరలను 2011-12 నాటి ధరల సూచీలో వచ్చిన పెరుగుదలను బట్టి సవరించి అధికారిక పేదరిక స్థాయిని రూ.816గా నిర్ధారించింది.